మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 313 | కర్నూలు | శనివారం డిసెంబర్ 13 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

## విజన్‌తో ముందుకెళ్తున్నాం..అద్భుతాలు సాధిస్తున్నాం

**అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి**
**గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం**
**కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు**



విశాఖపట్టణం,డిసెంబర్12(శ్రీచక్ర) :ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు.

## బస్సుప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**
**ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసని పవన్, మంత్రులు**



అల్లూరిజిల్లా,డిసెంబర్12(శ్రీచక్ర) : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయా యి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు. అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం**
**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**
**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**



అల్లూరిజిల్లా,డిసెంబర్12(శ్రీచక్ర) : అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

**ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున చెక్కుల అందచేత**
**శిక్షకులకు 2లక్షల చొప్పున చెక్కులు పంపిణీ**



అమరావతి,డిసెంబర్12((శ్రీచక్ర) :ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధక్రికెటర్లు సాధించినవిజయందేశానికే గర్వకారణమన్నారు.శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్..ఒక్కో క్రికెటర్‌కు రూ. 5లక్షల చొప్పున, శిక్షకులకు రూ. 2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ్న ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణాకుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

## మరోమారు ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు

**18,19 తేదల్లో పర్యటన ఖరారు**

అమరావతి,డిసెంబర్12(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. డిసెంబర్ 18,19 తేదీల్లో ఆయన న్యూఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు వెలగపూడి సచివాలయంలోని హెలిప్యాడ్ నుండి విజయవాడ ఎయిర్‌పోర్టుకు ఆయన చేరుకుంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఎయిర్‌పోర్టు నుండి ఢిల్లీకి సీఎం చంద్రబాబు బయలుదేరి వెళ్లనున్నారు. ఆ రోజు రాత్రి 7.45 గంటలకు ఆయన ఢిల్లికి చేరుకుంటారు. అనంతరం 8.30 గంటలకు వన్ జనపథ్‌కు చేరుకుంటారు. ఆ రాత్రి అక్కడే ఆయన బస చేయనున్నారు.19వ తేదీ సాయంత్రం 6.40 గంటలకు ఢిల్లీ నుండి తిరిగి విజయవాడకు సీఎం చంద్రబాబు పయనం కానున్నారు. 18వ తేదీ రాత్రి.. కేంద్రంలోని పలువురు కీలక నేతలతోపాటు.. ఉన్నత స్థాయి అధికారులను సీఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ మరునాడు సాయంత్రం వరకు సీఎం చంద్రబాబు ఢిల్లీలోనే ఉండనున్నారు. పార్లమెంట్ హౌస్‌లో పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశం కానున్నట్లు సమాచారం. ఏపీకి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్రానికి అవసరమైన కేంద్ర నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులతోపాటు ఆమోదం తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 18వ తేదీ రాత్రి కేంద్రంలోని పలువురు అత్యున్నత స్థాయి నేతలతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారని తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి.




## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

**కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్**

విశాఖపట్టణం,డిసెంబర్12(శ్రీచక్ర) ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టిక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెటెడ్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఒకే ఒక్క శాతం మంది దగ్గర 40 శాతం సంపద

దేశ ఆదాయంలో 58%.. ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది.భారత్‌లోని 40 శాతం సంపద అంతా ఒకే ఒక్క శాతం మంది సంపన్నుల వద్ద ఉంది.భారత్‌లో ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారు. స్థూల జాతీయాదాయం పెరుగుతున్నప్పటికీ చాలా దేశాల్లో ఆర్థిక అసమానతలు మాత్రం ఆశించిన స్థాయిలో తగ్గడం లేదని తాజా అధ్యయనమొకటి వెల్లడించింది. 2023 నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు సగం జనాభా.. ఆదాయ అసమానతలు పెరిగిన దేశాల్లోనే ఉందని పేర్కొంది. 1990తో పోలిస్తే మాత్రం అంతర్జాతీయ జనాభాలో 94 శాతం మంది స్థూల జాతీయాదాయం పెరిగిందని తెలిపింది. దేశాల్లో, దేశాల మధ్య అసమానతలను తగ్గించడం ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో (ఎస్‌డీజీ) పదోది. దాన్ని సాధించడంలో ప్రపంచ పురోగతిని గుర్తించేందుకు ఫిన్లాండ్‌లోని ఆల్టో విశ్వవిద్యాలయం సహా పలు ఇతర సంస్థలకు చెందిన పరిశోధకులు భారత్, బ్రెజిల్, చైనా తదితర దేశాల్లో ఉమ్మడిగా తాజా అధ్యయనాన్ని నిర్వహించారు. సంబంధిత వివరాలు 'నేచర్ సస్టెయినబిలిటీ' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. అందులోని వివరాల ప్రకారం.. - 2023 నాటికి ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది.. అసమానతలు తగ్గిన దేశాల్లో నివసిస్తున్నారు. - నాలుగింట ఒక వంతు మంది.. 1990తో పోలిస్తే ఆదాయం, అసమానతలు రెండూ గణనీయంగా పెరిగిన ప్రాంతాల్లో ఉన్నారు. ఉత్తర భారత దేశంలో అసమానతలు స్థిరంగా ఉన్నాయి. దక్షిణ భారత రాష్ట్రాల్లో మాత్రం సమ్మిళిత పురోగతి కనిపించింది. ప్రజారోగ్యం, విద్య, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడులు పెరగడం, ఆర్థికాభివృద్ధి అందుకు దోహదపడ్డాయి. బ్రెజిల్‌లో పేద కుటుంబాలకు నగదు బదిలీ పథకాలు అసమానతలను తగ్గించేందుకు ఉపకరిస్తున్నాయి పేదలు మరింత పేదరికంలో కూరుకుపోతున్నారు" అన్న వాదన ఎన్నో ఏళ్లుగా ఉంది. ప్రస్తుతం జపాన్‌ను సైతం అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగినప్పటికీ మన దేశంలో ఆర్థిక అసమానతలు ఏ మాత్రం తగ్గడం లేదు.ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంత ఆర్థిక అసమానత భారత్‌లో ఉందని వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026లో పేర్కొన్నారు. ఆ రిపోర్ట్ ప్రకారం.. దేశంలోని 40 శాతం సంపద ఒకే ఒక్క శాతం మంది వద్ద ఉంది.వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026 అంచనాలను విశ్లేషకులు లుకాస్ చాన్సెల్, రికార్డో గోమెస్ కరెరా, రోవైదా మోరష్రిఫ్, థామస్ పికెట్టి ఎడిట్ చేసి, ప్రచురించారు.ఇటీవలి కాలంలో అసమానతలు తగ్గే సూచనలు కనపడకుండాపోయాయని ఆ రిపోర్టు తెలిపింది. భారత్‌లోని అత్యంత సంపన్న 10% వర్గం సుమారు 65% సంపదను పొందుతోందని నివేదిక తెలిపింది.ఆదాయ అసమానలతు కూడా మామూలుగా లేవు. దేశ ఆదాయంలో 58% ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది. కిందిస్థాయిలో ఉన్న 50% వర్గం వారికి దేశ ఆదాయంలో కేవలం 15% మాత్రమే దక్కుతోంది.2014 నుంచి 2024 వరకు దేశంలోని సంపన్న టాప్ 10% వర్గం, బాటమ్‌లోని 50% వర్గం మధ్య ఆదాయం వ్యత్యాసం స్థిరంగా ఉందని నివేదిక తెలిపింది. అంటే పదేళ్ల క్రితం దేశంలో అసమానతలు ఎలా ఉండేవో ఇప్పుడూ అలానే ఉన్నాయి.భారతదేశంలో సగటు వార్షిక ఆదాయం పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 6,200 యూరోస్, అంటే దాదాపు రూ.6.49 లక్షలు. సగటు సంపద పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 28000 యూరోస్. మహిళల శ్రమ భాగస్వామ్యం 15.7% మాత్రమే ఉందని, గత దశాబ్దంలో పెరుగుదల లేకపోయిందని నివేదిక తెలిపింది.ఇక మొత్తంగా భారతదేశంలో ఆదాయం, సంపద, లింగ పరమైన అసమానతలు అధికంగా కొనసాగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక విభేదాలు స్పష్టంగా ఉన్నాయని ఇది సూచించింది.140 కోట్ల జనాభాలో దాదాపు 100 కోట్ల మంది తమ ఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. మరోవైపు స్థిరమైన ఆదాయంతో స్వేచ్ఛగా ఖర్చు చేయగలిగే వారు కేవలం 13-14 కోట్ల మంది మాత్రమేనని ఈ అధ్యయనం సూచిస్తోంది. అంటే భారత మార్కెట్‌ను అర్థం చేసుకోవాలంటే కేవలంజనాభా పరంగా కాకుండా, ప్రజల ఆదాయ స్థాయిలను, ఖర్చు విధానాలను విశ్లేషించడం అవసరం. భారత్‌లో ఆర్థిక అసమతుల్యత గణనీయంగా ఉంది. నగరాల్లో ఉన్నత, మధ్య తరగతులకు మంచి ఆదాయ వృద్ధి కనిపిస్తున్నా, గ్రామీణప్రాంతాల్లో ఇంకా తక్కువ ఆదాయ స్థాయిలు కొనసాగుతున్నాయి. ఆదాయ వ్యవస్థ మెరుగుపడకపోతే వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరగదు. దేశంలో చాలా మంది అనిశ్చిత ఉపాధిపై ఆధారపడటంతో, నిర్దిష్ట ఆదాయ స్థాయిని చేరుకోవడం కష్టమవుతోంది. 100 కోట్ల మంది వినియోగదారులు వ్యక్తిగత ఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. వీరి ఆదాయం ప్రధానంగా ఆహారం, వైద్యం, విద్య వంటి అవసరాలకే సరిపోతోంది. విలాస వస్తువులు, గృహోపకరణాలు, వినోదం, టూరిజం వంటి విభాగాల్లో వీరు పెద్దగా ఖర్చు చేయడం లేదు. ఈ వాస్తవం మార్కెట్ వ్యూహాలపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. మధ్యతరగతి, ఉన్నత వర్గాలే లక్ష్యం. భారత మార్కెట్‌ను అనేక కంపెనీలు మధ్యతరగతి, ఉన్నత వర్గాలను లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి చేశాయి. అయితే, వినియోగ సామర్థ్యం పరంగా చూస్తే, తక్కువ ఆదాయం గల వినియోగదారులు పెద్ద సంఖ్యలో ఉన్నందున, మార్కెట్ వ్యూహాలను పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ప్రీమియం ఉత్పత్తులతో పాటు, బడ్జెట్ -ఫ్రెండ్లీ ప్రోడక్ట్స్, స్థిరమైన ధరల వ్యూహాలు, ఫైనాన్స్- ఆధారిత వినియోగ మోడల్స్ ద్వారా ఈ వర్గాన్ని ఆకర్షించే మార్గాలను పరిశీలించాలి. భారత మార్కెట్ వృద్ధి కొనసాగాలంటే కేవలం ఉన్నత ఆదాయ వర్గాలను లక్ష్యంగా పెట్టుకోవడం సరిపోదు.

# నగర నలుమూలల అభివృద్ధి

**స్థాయి సంఘ సమావేశంలో వివిధ తీర్మానాలు ఆమోదం**
**నగరపాలక సంస్థ మేయర్ బి.వై.రామయ్య**



కర్నూలు , డిసెంబర్ 12 (శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని నలుమూలల అభివృద్ధికి కృషి చేస్తామని మేయర్ బి.వై.రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 16 అజెండా తీర్మానాలను ఆమోదించారు. అదేవిధంగా 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఆమోదం తెలిపారు. కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు నారాయణ రెడ్డి, మునెమ్మ, షేక్ అహ్మద్, వై.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, ప్రజారోగ్య అధికారి శివనాగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.×ఆమోదించిన తీర్మానాలు ఈల ఉన్నయి. 1. చెత్త సేకరణకు 10 ట్రాక్టర్లను 2 నెలల పాటు కాంట్రాక్ట్ ప్రాతిపదికన తీసుకొనుటకు ఆమోదం తెలిపి, మిగిలిన వాటిలకు టెండర్ ప్రక్రియ ద్వారా పనులు కేటాయించాలని నిర్ణయించారు.2. ప్రేమ్ నగర్?2 నందు పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు.3. మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు మంజూరును ధృవీకరించారు. 4. ఎల్ఐసి కాలనీ పార్కు అభివృద్ధికి రూ.25 లక్షలు కేటాయింపును కేటాయించారు. 5. బిర్లా భవన్ పార్కు అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయింపును ధృవీకరించారు. 6. మద్దూర్ నగర్ పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు. 7. సి.క్యాంపు పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు.8. స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ డీపీఆర్ టెండర్‌కు యస్‌జిజి ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు లెటర్ ఆఫ్ అక్సెప్టెన్స్ జారీ చేయుటకు ఆమోదం. 9. ప్రధానమంత్రి పర్యటనలో పారిశుధ్య కార్మికులకు టిఫిన్ సరఫరా చేసిన కాంట్రాక్టర్‌కు రూ.2.34 లక్షలూ మంజూరు చేశారు. 10. అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రంలో నీటి శుద్ధి, క్లోరినేషన్ కోసం రూ.99.80 లక్షలు కేటాయించారు.11. వీధి దీపాల అమరికకు అవసరమైన విడిభాగాల కొనుగోలుకు రూ.49.50 లక్షలు కేటాయించారు. 12. 489 మైక్రో ప్యాకెట్లకు పారిశుధ్య సిబ్బంది నేమ్ బోర్డుల ఏర్పాటు కోసం రూ.2.44 లక్షలు కేటాయించారు.13. ఇంజనీరింగ్, రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు 50 వాకీటాకీలు కొనుగోలు చేయుటకు రూ.22 లక్షలు కేటాయించారు.14. మెడికల్ కాలేజ్ గేట్ నం.3 నుండి గేట్ నం.4 వరకు రోడ్డు విస్తరణ కోసం బిటి రోడ్డు వేయుటను రూ.15 లక్షల కేటాయింపును కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని నిర్ణయించారు.15. కెఎంసి ఫ్రైడ్ ప్లాజలోన షాప్ నం.12ను బోయా సేతురాం గంధర్వకు నెలసరి అద్దె రూ.7,080తో 5 సంవత్సరాలపాటు లీజుకి కేటాయించేందుకు ఆమోదం తెలిపారు.16. గుత్తి రోడ్ జంక్షన్‌లో పార్కింగ్ స్థలానికి గుడ్‌విల్ వేలం ద్వారా ఎంపికైన పాటదారునికి 01.12.2025 నుండి 30.11.2026 వరకు టు వీలర్ రూ.5/-, ఫోర్ వీలర్ రూ.10/- వసూలు చేసే లీజు హక్కులను కేటాయించారు. 17. నగరంలోని మెయిన్ రోడ్లపై స్ట్రీట్ వెండింగ్ జోన్లు (గ్రీన్, అంబర్, రెడ్) ఏర్పాటు చేసేందుకు, జోనింగ్ మార్కింగ్ పనులకు రూ.23.50 లక్షల కేటాయింపుకు ఆమోదించారు. 18. పార్కుల నిర్వహణకు 32 మంది కార్మికులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 6 నెలల పాటు తీసుకొనుటకు రూ.49.98 లక్షలు కేటాయించారు. 19. 50వ వార్డు మౌలి మిస్కిన్ దుర్గ ముస్లిం స్మశాన వాటిక నందు రూ.23.50 లక్షలతో తాగునీటి వసతి, శాశ్వత నిర్మాణ పనులను చేపట్టేందుకు ఆమోదం తెలిపారు.20. 28వ వార్డు దూపాడు నందు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.9.20 లక్షలు కేటాయించారు.

# ఆర్డీవో కార్యాలయం యథావిధిగా కొనసాగించాలి

**పార్టీలకు అతీతంగా మున్సిపల్ కార్యాలయం వద్ద సమావేశం**





రామచంద్రపురం, డిసెంబర్ 12( శ్రీచక్ర)రామచంద్రపురంలో ఉన్న ఆర్డీవో కార్యాలయం, డిఎస్పీ ఆఫీస్, నీటిపారుదల కార్యాలయం ఇతరచోటుకు తరలించే అవకాశాల ఉన్న నేపథ్యంలో,ఆ కార్యాలయాలను రామచంద్రపురంలోనే యథావిధిగా కొనసాగించాలంటూ పలు డిమాండ్ లతో రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురం పురపాలక సంఘ భవనం ఎదుట నిర్వహించిన సమావేశం విజయవంతంగా ముగిసింది.రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలు, ప్రాంతీయ అవసరాలు తోపాటు ప్రజా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆయా కార్యాలయాలు ఇక్కడే కొనసాగడం అవసరమని పూర్వం నుండి రామచంద్రపురం తాలూకా ప్రధాన కేంద్రంగా ఉంటూ ఈ ప్రాంతానికి సహజమైన పరిపాలనా కేంద్రంగా అభివృద్ధి చెందిందనని పలువురు పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆర్డీవో కార్యాలయం ప్రజలకు అందిస్తున్న సేవలు, పరిపాలనా సౌలభ్యం, భూమి?రెవెన్యూ సమస్యల పరిష్కారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, ఈ కార్యాలయాలను తరలించడం జరిగితే ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులను కలగనున్నాయని కార్యక్రమానికి హాజరైన పలువురు తమతమ అభిప్రాయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు , సిపిఐ ఎంఎల్ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు , అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు వెంటపల్లి భీమశంకరం , బీజేపీ స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ సలాది సతీష్ నాయుడు , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విక్టర్ నంద , డాక్టర్ స్టాలిన్ , నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎర్రంశెట్టి రామరాజు , సీనియర్ అడ్వకేట్ మల్లి హరినాథ్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై, రామచంద్రపురంలో ఉన్న ఈ ముఖ్య కార్యాలయాలు తప్పనిసరిగా యథాతథంగా కొనసాగాలంటూ డిమాండ్ చేశారు.

# సైబర్ క్రైమ్ సొసైటీ సేవలు పై అవగాహన

**కోలంక సొసైటీ వద్ద బుర్రకథ ద్వారా రైతులకు పలు సూచనలు**





కాజులూరు, డిసెంబర్ 12( శ్రీచక్ర)కాకినాడ డీసీసీబీ బ్యాంకు సౌజన్యంతో నిర్వహించబడిన మిరియాల రమేష్ కళా బృందంచే డీసీసీబీ బ్యాంకు, సొసైటీలో నిర్వహించిన లోన్స్ ,సైబర్ క్రైమ్స్ , వివిధ రకాల సేవలుపై అవగాహన సదస్సు నిమిత్తం కోలంక సొసైటీ వద్ద బుర్రకథ రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈమేరకు శుక్రవారం కాజులూరు మండలం కోలంక గ్రామంలో గల పిఎసిఎస్ కార్యాలయం వద్ద ఈకార్యక్రమం నిర్వహించగా ఈఅవగాహన సదస్సుకు పలువురు రైతులు హాజరై సైబర్ క్రైమ్, సొసైటీ ద్వారా అందించే పలుసేవలు బుర్రకథ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పండా వెంకట నరసింహా నాయుడు,జనసేన కాజులూరు మండల అధ్యక్షులు బొండా వెంకన్న, పెద్ద కాపు, సొసైటీ సీఈవో బొండా రామన్న, కోలంక సొసైటీ సిబ్బంది,కోలంక, నామవానిపాలెం,పెదలంక గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం విజయవంతం చేసిన రైతులందరికి సొసైటీ అధ్యక్షులుబొండా వెంకట నరసింహా నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో..., విద్యానగర్ లో రక్తదాన శిబిరం...,





కోట : డిసెంబర్ 12 (శ్రీ చక్ర):కోట మండలం విద్యానగర్ లో కార్ వాష్ సెంటర్ వద్ద చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు మెడి పల్స్ రక్తనిధి కేంద్రం సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఈ శిబిరాన్ని రక్తం ఇది కేంద్రం ఇంచార్జ్ ఎం సురేష్ ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ ముప్పు వరపు వెంకటేశ్వరరావు,ముప్పవరపు ఆదిలక్ష్మి చిత్రపటలకు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రక్తనిది కేంద్రం ఇంచార్జ్ ఎమ్.సురేష్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు రక్తదానం చేస్తే ఎలాంటి గుండెజబ్బులు గాని ఎలాంటి అనారోగ్య సమస్యలు గానీ దరి చేరవని అంతేగాక రక్తం పలుచబడి ఎలాంటి సమస్యలు దరిచేరమన్నారు.విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య మాట్లాడుతూ ఎమ్ వి రావు ఫౌండేషన్ నిర్వాహకుడు లీలా మోహన్ కృష్ణ తండ్రి పేరు మీద ఏర్పాటుచేసిన సంస్థ ద్వారా 18 సంవత్సరాల నుండి అనునిత్యం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుతం వారి తల్లిదండ్రులను ఆదర్శంగ తీసుకొని సేవలందిస్తూ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వారి పేరును చిరస్థాయిగా నిలుపుతున్నా రని ఆయన కొనియాడారు. ఇప్పటివరకు పదివేలకు పైగా సేవ కార్యక్రమానలను నిర్వహించారని తద్వారా సేవా కార్యక్రమాల్లో గిన్నిస్ బుక్ రికార్డు నమోదు కావాలని ఆయన ఆశించారు. అనంతరం మేడి పల్స్ రతినిధి కేంద్రం ద్వారా రక్తదాతల నుంచి ఆ కేంద్ర నిర్వాహకులు రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు పండ్లు బిస్కెట్లు సర్టిఫికెట్ తో పాటు ఫ్లాస్కోలను రక్తదాతలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ ఎన్.బి.కె.ఆర్. కళాశాలకు సేవలకు చెందిన ఉద్యోగి వైద్యులు షమీ,రతినిధి కేంద్రం సిబ్బంది రక్త దాతలు పాల్గొన్నారు.

## కొత్తపట్నం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ...విద్యార్థుల తో కలిసి ప్రత్యక్షంగా భోజనం చేస్తున్న ఎమ్ ఈ ఓ దారా.మస్తానయ్య...,





కోట : డిసెంబర్ 12 (శ్రీచక్ర): కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలో ఉన్న మండల ప్రజా పరిషత్ స్కూల్ ను శుక్రవారం కోట మండల విద్యాశాఖ అధికారి దారా. మస్తానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రిజిస్టర్లు రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా పిల్లలకు అందించే మధ్యాహ్నం భోజనం ను ప్రత్యక్షంగా రుచి చూడడం జరిగింది.అంతేకాకుండా విద్యార్థులకు అందించే మెనూ రికార్డు కూడా తనిఖీ చేశారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులతో సమావేశమై పాఠశాల గూర్చి ఉపాధ్యాయులు యొక్క పనితీరు గురించి చర్చించడం జరిగింది.విద్యార్థులను పలు ప్రశ్నల ద్వారా విద్యార్థి యొక్క సామర్థ్యాలను తెలుసుకున్నారు.

## ధనుర్మాస వ్రత మహోత్సవ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ చేసిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు



కర్నూలు, డిసెంబర్ 12(శ్రీచక్ర): కర్నూలు శ్రీ విష్ణు సహస్రనామ సత్సంగం వారి ఆధ్వర్యంలో కర్నూలు రెవెన్యూ కాలనీలోని శ్రీ భరతమాత దేవాలయంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఈ నెల 16 నుండి జనవరి 14 వరకు జరగబోయే ధనుర్మాస వ్రత మహోత్సవ ప్రచార గోడపత్రికలను విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉ కార్యదర్శులు నంది రెడ్డి సాయి రెడ్డి, పర్రె కోటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ వివరాలను ఆలయ కమతిబివవ సహ కార్యదర్శి తూముకుంట ప్రతాపరెడ్డి× తెలిపారు.వి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు మాట్లాడుత శ్రీ భరతమాత దేవాలయంలో గత 35 సంవత్సరాలుగా కర్నూలు విష్ణు సహస్రనామ సత్సంగం ఆధ్వర్యంలో ధనుర్మాన వ్రత మహోత్సవాలు అత్యంత వైభవంగానిర్వహించబడుతున్నాయని కొనియాడారు. ఆల్ ఇండియా విష్ణు సహస్రనామ సత్సంగం జాయింట్ సెక్రటరీ మల్లెల పెద్ద పుల్లారెడ్డి మాట్లాడుతూ? ఈసారి డిసెంబర్ 16 నుండి జనవరి 14 వరకు జరిగే మహోత్సవాలలో భాగంగా వేదపండితుల ఆధ్వర్యంలో పుష్పయాగం. తిరుప్పావడ సేవ. వైకుంఠ ఏకాదశి. రేపల్లె వేడుకలు. దీపోత్సవం కూడారై సేవ తిరుమంజన సేవ అలాగే వేలాది మంది భక్తుల సమక్షంలో శ్రీ గోదా?రంగనాధుల కళ్యాణం అత్యంత ఘనంగా నిర్వహించబడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులువిశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు ఎస్. ప్రాణేష్. సోమ సుబ్బారావు. అయోధ్య శ్రీనివాస్ రెడ్డి. బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్: ×పోలేపల్లి సందీప్. రాష్ట్ర కో-కన్వీనర్: సి. రవికుమార్బజరంగ్ దళ్ రాష్ట్ర నాయకులు: పిచ్చయ్య చౌదరి. నవీన్ కుమార్. విహిప్ నాయకులు: ఈపూరి నాగరాజు×, రవీంద్ర గౌడ్, ఉపేంద్ర నాయక్, శివకోటి చంద్రశేఖర్, చామిరాజు సాయినాథ్. శ్రీ భరతమాత సేవా సమితి సభ్యులు: ×నారాయణరెడ్డి, చంద్రారెడ్డి, శివశంకర్ రెడ్డి, లావణ్య, గాయత్రి, వసుందరమ్మ, భరత్ కుమార్ రెడ్డి, వడ్డే రాము, యశ్వంత్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు



శ్రీశైలం లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకా ళమ్మవారిక అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవార ఒరోజున శ్రీఅంకా ళమ్మ వారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవ గా) ఈ విశేషపూజ జరిపిం చబడు తోంది.ఇందులో భాగంగా శ్రీఅంకాళ మ్మవారికి అభిషేకం,విశేషఅర్చనలు, పుష్పాలం కరణ,కుంకు మార్చనలు జరిపించబ డ్డాయికాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామ దేవత గా చెప్పబడుతున్న అంకా ళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉ ంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభా గవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమే నని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన దమరుకంఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటంగల ఈదేవివస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుందికాగా కార్యక్రమంనిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజజరిపించబడింది. తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం,పుష్పోదకం, జలముతో విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

## తుంగభద్ర నీటి నిలుపేతపై ప్రత్యామ్నాయ చర్యలు

### లీకేజీల నియంత్రణపై ప్రత్యేక చర్యలు

### నీటి సరఫరాకు అంతరాయం లేకుండా కార్యాచరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, డిసెంబర్ 12(శ్రీచక్ర): వచ్చే ఏడాది జనవరి 10 తర్వాత తుంగభద్ర నది ద్వారా అందే నీటి పారుదల నిలిపివేయనున్న నేపథ్యంలో నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఇంజనీరింగ్ విభాగం, అమెనిటీస్ విభాగం, తాగునీటి విభాగ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తుంగభద్ర నీటి నిలుపేత అనంతరం వేసవి కాలంలో నగరానికి అవసరమైన నీటి సరఫరా నిరాటంకంగా కొనసాగించేందుకు ట్యాంకుల శుభ్రపరిచే పనులు, ప్రత్యామ్నాయ బోర్లు, మోటారుల మరమ్మతులు, పవర్ బోర్ల వినియోగం, ట్యాంకర్ సప్లై వంటి చర్యలను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ప్రాంతంలో లీకేజీలను పూర్తిగా నియంత్రించి, పైపులైన్ మరమ్మతులను రోజువారీగా పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏఈలు, ట్యాబ్ ఇంస్పెక్టర్లు, ఫిట్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 14న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను జయప్రదం చేయండి,



ఎమ్మిగనూరు,డిసెంబర్ 12, “శ్రీ చక్ర “: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను జయప్రదం చేయాలని రాష్ట్ర దివ్యాంగుల సాధికారిత ఫోరం (డిఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు బీసీ నాగరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణ లో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి నేత భాస్కర్ల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కు హాజరు కావాలని చంద్ర శేఖర్ ను కోరారు. డిసెంబర్ 14 వ తేదీన ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మంటపం లో జరిగే కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త మల్లెల అల్ ఫ్రైడ్ రాజు,డిఈఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుధ్యం మెరుగుపడాలి

### వార్డులు, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలిఫజిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, డిసెంబర్ 12 (శ్రీచక్ర): ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పారిశుధ్యం మరింత మెరుగుపరచాలని, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పారిశుద్ధ్య నిర్వహణ ఏజెన్సీలను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పారిశుద్ధ్య నిర్వహణ అంశంపై అధికారులు, ఏజెన్సీ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుధ్య నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ కాల్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరిస్తోందన్నారు. ఈ అంశంపై నెగెటివ్ ఫీడ్ బ్యాక్ ఎక్కువగా వస్తోందని, పారిశుధ్యం మెరుగు పరచకపోతే ఏజెన్సీ లను మార్చే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పారిశుద్ధ్య నిర్వహణ ఏజెన్సీ లను ఆదేశించారు.. పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ 100 శాతం ఉండాలన్నారు... పారిశుధ్య కార్మికులు పేషెంట్ లను డబ్బులు అడగడం లాంటివి చేయకూడదన్నారు. అదే.విధంగా పారిశుధ్య కార్మికులకు ఇచ్చే మెటీరియల్ నాణ్యతగా ఉండాలని కలెక్టర్ పారిశుద్ధ్య నిర్వహణ ఏజెన్సీ లను ఆదేశించారు... పారిశుధ్య కార్మికులకు వేతనం ఇవ్వడంలో ఆలస్యం చేయకూడదన్నారు.. పారిశుద్ధ్య ఏజెన్సీ ల పనితీరు ను సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ జీజీహెచ్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటివ్ అధికారిని ఆదేశించారు.. ఎమ్మిగనూరు ఏరియా హాస్పిటల్ లో పారిశుద్ధ్య కార్మికులు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేయడం లేదని, సంబంధిత ఏజెన్సీ కి నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. ప్రతి రోజు వైద్య సిబ్బంది హాజరుతో పాటు పారిశుద్ధ్య కార్మికుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నివేదికలను పంపాలని కలెక్టర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారిని ఆదేశించారు... సిహెచ్సి లలో డెలివరీ లు ,సర్జరీ లు, ఈహెచ్ఆర్ లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు.. జనవరి 5 వ తేది నాటికి ఈహెచ్ఆర్ లో 90 శాతం పురోగతి తీసుకొని రావాలన్నారు.. అదే విధంగా ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ ఖచ్చితంగా 100 శాతం ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సింధు సుబ్రమణ్యం, ఏజెన్సీ లు తదితరులు పాల్గొన్నారు..

## డిసెంబర్ 21 వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





కర్నూలు , డిసెంబర్ 12 (శ్రీచక్ర): జిల్లాలో డిసెంబర్ 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కు సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ పోలియో వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. డిసెంబర్ 21 వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలను వేస్తారని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు 22,23 తేదీల్లో రోజులు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు అయ్యేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. గుడి, మసీదు, చర్చి లతో పాటు నాలుగు రోడ్ల కూడలిలో, తదితర ప్రదేశాల్లో ఆటోల ద్వారా చేయాలని, అలాగే కేబుల్ టీవీ ద్వారా ప్రచారం చేయించాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఐసిడిఎస్ శాఖకు సంబంధించి అంగన్వాడీ టీచర్లు ఆశా, ఏఎన్ఎం ల సేవలు వినియోగించుకొని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ముందుగానే ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియచేసేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారిని ఆదేశించారు. మిస్ అయిన పిల్లలకు మరుసటి రోజు ఇంటింటికీ వెళ్ళి పోలియో చుక్కలు వేయించాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీల ద్వారా టామ్ టామ్ ద్వారా తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిపివో ను ఆదేశించారు.. ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సచివాలయ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, ఎన్జీవో లు, మహిళా సంఘాల సభ్యులు అందరూ ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా తగిన చర్య లు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో ప్రయాణం చేస్తున్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించే ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , డిఎంహెచ్వో డాక్టర్ భాస్కర్ , ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా ,జిల్లా మలేరియా ఆఫీసర్ డాక్టర్ నూకరాజు , కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాధ్ , డిపిఓ భాస్కర్, డీఈవో సుధాకర్ , డ్వామా పిడి వెంకటరమణయ్య , లయన్స్ క్లబ్ తరపున రాయపాటి శ్రీనివాసరావు , ఐఎంఏ తరపున డాక్టర్ మనోజ్ కుమార్ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ బాబు , ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి , రైల్వే హెల్త్ సూపరింటెండెంట్ మణిమాల, ఐసిడిఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు నిత్య సాధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చు :మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి. వెంకటేష్

కర్నూలు స్పోర్ట్స్, డిసెంబర్ 12 (శ్రీచక్ర) : ప్రతినిత్యం క్రీడలు సాధన చేయడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చునని జిల్లా నుంచి ఒలంపిక్స్ వరకు చేరుకోవడానికి సాధనే మంచి మార్గమని కర్నూల్ మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి. వెంకటేష్ తెలిపారు. కర్నూలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ బాస్కెట్బాల్ క్రీడా ప్రాంగణంలో రెండవ ఆహ్వానిత భూషణరావు మెమోరియల్ బాస్కెట్ బాల్ పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి వచ్చిన మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి. వెంకటేష్ క్రీడాకారులను పరిచయ కార్యక్రమం అనంతరం ప్రసంగిస్తూ బాస్కెట్బాల్ క్రీడకు భూషణరావు జిల్లాలో వెలకట్టలేని కృషి చేశాడని అతని ద్వారా ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో అద్భుతంగా రాణించి ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా స్థిరపడ్డారని అతని సేవలు వెల కట్టలేనివని తెలిపారు. ఇలా ప్రతి సంవత్సరం ఆహ్వానిత బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించడం ఎంతో స్పూర్తిదాయకమని తెలిపారు.







అనంత ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అనంత నాయుడు మాట్లాడుతూ క్రీడల్లో తరచూ పోటీలు నిర్వహించడం పాల్గొనడం చేయడం ద్వారా క్రీడాకారులు మరిగైన ప్రదర్శన ఇస్తారని తెలిపారు. రాష్ట్రం నలుమూల నుంచి 20 పురుషుల జట్లు పాల్గొంటున్న ఈ పోటీలు మూడు రోజుల పాటు విద్యుత్ కాంతుల్లో మ్యాచులు నిర్వహిస్తున్నామని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు దాదాభాష తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, బాస్కెట్బాల్ అధ్యక్షురాలు నీలిమారెడ్డి, ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డిఎస్పి మహబూబ్ బాషా, కార్యదర్శి భాను ప్రసాద్, టిడిపి యువ నాయకులు గౌతమ్ రెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ముస్తహీర్, శిరీష, గీత, వలి, మురళీకృష్ణ క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలంటూ. సబ్ కలెక్టర్. కార్యాలయం నందు నిరసన




మార్కాపురండిసెంబర్ 12 శ్రీ చక్రమార్కాపురం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్అండ్హెల్పర్స్అసోసియేషన్ అనుబంధ ఏఐటియుసి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఏవో రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రీస్కూల్ విద్యార్థులకు అమ్మకు వందనం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## డాక్టర్ మిర్జా షంషేర్ అలీ బేగ్ ను ఘన సన్మానించిన షేక్ మహబూబ్ భాష



మార్కాపురం డిసెంబర్ 12 శ్రీ చక్రమార్కాపురం మ×రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ నియమితులైన సందర్భంగా, వైసిపి స్టేట్ సెక్రటరీగా డాక్టర్ మిర్జా షంషేర్ అలీ బేగ్ కి ఘనంగాసన్మానించిన,×ప్రకాశం జిల్లా మార్కాపురం, షైక్ మహబూబ్ బాషా(టౌన్ వైస్ ప్రెసిడెంట్), సయ్యద్ గఫూర్(18బిష్ట్ర బ్లాక్ ఇంచార్జ్), షైక్ ఖాసీం,(అ.ఓ) (సీనియర్ వైసీపీ నాయకులు), కుందూరుశ్రీనివాసరెడ్డి(మార్కాపురం టౌన్ సెక్రటరీ, ప్రకాశం జిల్లా బ్యూరో, ప్రజా ప్రతిభ ),షైక్ మహమ్మద్ జాఫర్(యూవ నాయకులు13బిష్ట్ర బ్లాక్),షైక్ మున్వర్(టౌన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్),షైక్మహమ్మద్రఫీ(టౌన్ సోషల్ మీడియా ప్రెసిడెంట్), రాచకొండ రమణయ్య(టౌన్ వాలంటీర్ ప్రెసిడెంట్), షైక్ గఫూర్( టౌన్ సోషల్మీడియాసెక్రెటరీ),పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రామచంద్రాపురం గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో బాలచెన్నయ్య



మార్కాపురం,డిసెంబర్ 12: శ్రీ చక్ర మార్కాపురం మండలం రామచంద్రాపురం గ్రామ సచివాలయం,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో బాలచెన్నయ్య శుక్రవారం న సందర్శించడమైనది..ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందజేయు మధ్యాహ్న భోజన పథకమును మంచినీటి సరఫరాను పాఠశాల పారిశుద్ధ్యమును పరిశీలించడమైనది.విద్యార్థులకు అందజేయు మధ్యాహ్నంను మెనూ ప్రకారము అందజేయాలని,పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని అహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగాచూడాలని,క్లోరినేషన్ చేసిన మంచి నీటిని వాడాలని పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయడమైనది.అదేవిధంగా సచివాలయం ను సందర్శించి సచివాలయ సిబ్బంది సమయం పాలన పాటించాలని వివిధ పనులతో సచివాలయమునకు వచ్చు ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ ఏ.బాల చెన్నయ్య తెలియ చేసి ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ ఎంపీడీవో గరీబ్ కాజా పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## సాధనా స్కూల్ కరెస్పాండెంట్ వినుత రెడ్డి కి అరుదైన గౌరవంపీలేరు

డిసెంబర్ 12 గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, సమాజాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం శ్రమిస్తున్న సాధనా పాఠశాల కరెస్పాండెంట్ వినుత రెడ్డి అరుదైన గుర్తింపును అందుకున్నారు. హైదరాబాదు హైటెక్ సిటీలో ఎస్.డి ప్రోమో ఆధ్వర్యంలో ఈ.టి టెక్ సంస్థ ప్రోమో ప్రతినిధుల చేతుల మీదుగా ఆమెకు ప్రతిభ అవార్డు మరియు ప్రశంసా పత్రం అందుకున్నారుఈ సందర్భంగా వినుత రెడ్డి మాట్లాడుతూ"గత 23 సంవత్సరాలుగా సాధనా పాఠశాల, కార్పొరేట్ విద్యాసంస్థల సరసన నిలుస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నామని ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు

## డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు కు రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రధానం





హైదరాబాద్, డిసెంబర్ 12(శ్రీచక్ర): సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చీఫ్ సెక్రటరీ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు ( రాజు ) కు రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ దక్కింది. ఆయన చేసిన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. డిసెంబర్ 10 న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్, కోఠిలో తెలంగాణా సారస్వత పరిషత్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణా నార్కోటిక్స్ అడిషనల్ ఎస్పీ క్రిష్ణ మూర్తి, డీఎస్పీ సైదులు, ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ప్రముఖ సైకాలాజిస్ట్ డా. హిప్నో పద్మా కమలాకర్ గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే అదే రోజున డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ తాను నిరాశ్రాయులకు అన్నదానం చేయడం, ఉచితంగా బట్టలు పంపిణీ చేయడం, ఉచిత మెగా రక్తదాన కార్యక్రమాలు, మానవ హక్కుల పరిరక్షణ కోసం అవగాహన సదస్సులు నిర్వహించడం లాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం వల్లనే ఈ గుర్తింపు దక్కిందన్నారు. ప్రస్తుతం సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ లో నేషనల్ చీఫ్ సెక్రటరీగా జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి సలహాలు, సూచనలతో భారత రాజ్యాంగ పితామహుడు డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల ప్రతినిధులు, అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

**తప్పుడు ప్రచారాలు, అక్రమ వసూళ్లపై అడ్-హాక్ కమిటీ హెచ్చరిక**

**మామిడి సోమయ్యకు సంఘంతో సంబంధం లేదనడం అవివేకం**

**జర్నలిస్టుల హక్కులు? సంఘ బలోపేతంపై కీలక నిర్ణయాలు**





ఖమ్మం, డిసెంబర్ 12 (శ్రీచక్ర): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు అడ్హక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కో-కన్వీనర్లు అర్వపల్లి నగేష్, నానబాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈ మహాసభను ఫెడరేషన్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా, వారికి సంఘంతో సంబంధం లేదని ప్రచారం చేయడం అవివేకమని వారు స్పష్టం చేశారు. జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం లభించిందని, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో జరిగే ఏ వసూళ్లనైనా కఠినంగా ఖండిస్తున్నామని కమిటీ సభ్యులు హెచ్చరించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల కాలపరిమితి ముగిసినా పదవుల్లో కొనసాగుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిని జర్నలిస్టులు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్, అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్నలిస్టుల పరిరక్షణ- హక్కులు వంటి ముఖ్య అంశాలపై చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నాయకులు వంగా పుంగమ గౌడ్, కప్పల మధు, అమరబోయిన ఉపేందర్, కందరబోయిన కృష్ణ, కాసోజు శ్రీధర్, షకీల్, నజీర్, స్వర్ణ, అఖిల్, ప్రణయ్, హేమంత్, కాశి, శశి, శివకుమార్, అర్జున్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విజన్ మ్యాడ్యూల్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహణ





మార్కాపురం,డిసెంబర్ 12: శ్రీ చక్రమార్కాపురం మండలంలోని ఎస్సీ బీసీ కాలనీలో గల డ్వాక్రా బజార్ నందు ఏపీఎం డి.పిచ్చయ్య మరియు మండల మహిళా సమైక్య మార్కాపురం వారి ఆధ్వర్యంలో వెలుగు డిఆర్డిఏ ఆఫీస్ నందు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెలుగు డిఆర్ డి ఏ వారి ఆదేశాల మేరకు విజన్ మాడ్యూలు 1 పై నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు యొక్క ఆరోగ్యపరమైన ఆర్థికపరమైన విద్యకు సంబంధించి జీవనోపాదులకు సంబంధించి శిక్షణలకు సంబంధించి సామాజిక భద్రత వ్యవసాయ అభివృద్ధి వ్యాపార కార్యక్రమాలు మొదలగు అంశాల పైన నాలుగు రోజులపాటు గ్రామ సంఘ ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సంఘ ప్రతినిధులు వారి వ్యక్తిగతంగా వారు ఐదు సంవత్సరాల్లో సాధించుకోవాల్సిన ప్రగతి గురించి అదే విధంగా సంఘ అభివృద్ధి గురించి ఐదు సంవత్సరాలలో గ్రామ సంఘం అభివృద్ధి చెందాలంటే చేపట్టవలసిన కార్యక్రమాల గురించి ఆటల ద్వారా పాటల ద్వారా చక్కగా శిక్షణ పొంది నాయకత్వం మార్పిడి జరుగుతూ చక్కగా పుస్తక నిర్వహణ కొనసాగించుకుంటూ తీసుకున్న రుణాలు సక్రమంగా ఉపయోగించుకొని యూనిట్లు ఏర్పాటు చేసుకొని జీవనోపాదులను పెంపొందించుకొని మెరుగైన జీవనాన్ని కొనసాగించుటకు కావలసిన ఆరోగ్యపరమైన అన్ని అంశాల పైన ఆర్థికపరమైన అంశాల పైన ముఖ్యంగా జెండర్ కు సంబంధించిన అంశాల పైన గ్రామ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర పైన పచ్చదనము పరిశుభ్రత బాల్యవివాహాల నివారణ నిరక్షరాస్యత నిర్మూలన మొదలగు సామాజిక అంశాల పైన ఈ నాలుగు రోజులపాటు చక్కగా శిక్షణ పొందడం జరిగింది.ఈ శిక్షణలో ఫిష్ బోల్ గేమ్,చెకుముకి, చిక్కుముడి మొదలగు ఆటల ద్వారా కలగందామే చెల్లి కలగందాము కలలన్నీ కలిపి హరివిల్లు కడదాము అనే మంచి పాటల ద్వారా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఓటి ట్రైనర్లు ఏపీఎం డి.పిచ్చయ్య, రామగోపాల్ రెడ్డి,కొప్పుల నాగభూషణం,ఎల్సి మరియు నాగమణి అకౌంటెంట్ శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు ఝాన్సీ వెలుగు సిసిలు నాగయ్య , మనోకుమారి వెంకటేశ్వర్లు గ్రామ సంఘ ఈసీ మెంబర్లు హాజరు కావటం జరిగినది..

## పరీక్షా పే యాప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని .డివైఈఓ రామలక్ష్మణ మూర్తి



రామచంద్రపురం, డిసెంబర్ 12( శ్రీ చక్ర)ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ లో పరీక్షా పే చర్చ యాప్ లో నమోదు చేసుకుని ప్రధాని నరేంద్ర మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం పొందవచ్చని డివైఈఓ పి. రామలక్ష్మణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో కార్యక్రమ జిల్లా కో -ఆర్డినేటర్ కె. శ్రీకృష్ణ సాయి,మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావుతో కలిసి ఈ కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం డివైఈఓ మాట్లాడుతూ ఒత్తిడి లేని ఆలోచన విధానం, పరీక్షల పట్ల భయాన్ని తొలగించడం ఈ కార్యక్రమ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమం కేంద్రమానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిదవ ఎడిషన్ జరగనుందని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీకృష్ణ సాయి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో భాగంగా పరీక్షా పే యాప్ ద్వారా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 500 అక్షరాలా లోపు ఉండేలా ప్రశ్నకు సంబంధించిన అంశాన్ని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పాల్గొనవచ్చు అని తెలిపారు. వీటిలో ఉత్తమ ప్రశ్నలు ఎంపిక చేసి అర్హులను విజేతలుగా ప్రకటిస్తారన్నారు. విజేతలుగా నిలిచిన వారు నేరుగా ప్రధానమంత్రిని కలుసుకునే అవకాశం పొందుతారని పేర్కొన్నారు.ప్రతి విజేతకు ప్రత్యేక కిట్ తో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారని పేర్కొన్నారు అలాగే ప్రధానమంత్రి ఆటోగ్రాఫ్, ఫోటోతో కూడిన డిజిటల్ సావనీర్ పొందే అవకాశం ఉందన్నారు.ఈ సదవకాశాన్ని జిల్లాలో విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని డివైఈవో రామల క్ష్మణమూర్తి, కార్యక్రమ కోఆర్డినేటర్ శ్రీకృష్ణ సాయి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

## కొత్తమేయర్ పై ఫ్లెక్సీ కలకలం



కడప.(శ్రీచక్ర): నగరంలోని ప్రముఖ రోడ్స్ కూడలి యందు కొత్త మేయర్ పై నన్ను ఎవడు అడిగేది అంటూ కొత్త ఫ్లెక్సీలను గిట్టనివారు పెట్టారు దీనిపై మేయర్ పాక సురేష్ వివరణ ఇస్తూ కార్పొరేషన్ నందు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా అమ్మ పేరు పైన ఇంటి పన్ను లక్ష పైన కార్పొరేషన్ కట్టలేదంటూ నేనంటే గిట్టని వారు ఇలా పెక్సీలో వేశారని అన్నారు ఎవరైనా సరే నా దగ్గరకు వచ్చి వివరణ తీసుకోవచ్చని ఆయన అన్నారు గత సంవత్సరం నుంచి కార్పొరేషన్ వేయి రూపాయలు ఇంటి పన్ను ఉంటే 10000 కు పెంచడం సామాన్యులకు భారంగా మారిందని దీనిపైన ప్రతి సమావేశంలో నేను అధికారులను నిలదీస్తూ వచ్చానని ఆయన తెలిపారు జిహెచ్ ఎంసి ఆక్ట్ ప్రకారం పన్నులపై ముందస్తుగా ప్రజలకు నోటీసులు ఇవ్వాలని అలా లేకుండా 12 220 ఇంటి పన్ను ఒక్కసారిగా 60000 కు పెంచారని మల్ల 37వేలు తగ్గించారని అన్నారు రివ్యూ పిటిషన్లు 626 వచ్చాయని ఫైనల్ నోటీసు అధికారులు అందిస్తే నేను సంతోషాన్ని కడతానని నా బాధంతా ప్రతి సామాన్యుడు కూడా ధైర్యంగా పన్నులు కట్టే స్థితికి రావాలని ఎక్కువ వేస్తే ప్రజలు భయపడుతున్నారని ఆయన అన్నారు నాకు ఏ పార్టీతో కూడా విభేదాలు లేవు నా ఎదుగుదలను చూసి ఓర్చలేని వారే ఈ ఫ్లెక్సీలు వేశారని ఎవరైనా వచ్చి వివరణ తీసుకోవచ్చని ఆయన అన్నారు పేరు అడ్రస్ కూడా ఉంచాలని ఆయన అన్నారు

## పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నాణ్యతగా చేపట్టండి: ఎన్ ఎస్ ఓ అదనపు డైరెక్టర్ జి శ్రీనివాస రావు

నందికొట్కూరు:(శ్రీచక్ర): పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నాణ్యతగా చేపట్టాలని ఎన్ ఎస్ ఓ అదనపు డైరెక్టర్ జి శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే క్రింద జరుగుతున్న క్షేత్రస్థాయి పనుల పురోగతి, డేటా సేకరణ నాణ్యతను నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ యొక్క అదనపు డైరెక్టర్ జి శ్రీనివాస రావుపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విశ్వసనీయమైన గణాంకాల తయారీకి ఈ క్షేత్రస్థాయి సర్వేలు చాలా ముఖ్యమని జాగ్రత్తగా నాణ్యతగా ఈ సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ సర్వే దేశవ్యాప్తంగా ఉపాధి, నిరుద్యోగిత రేట్లను అంచనా వేయడానికి ఎన్ ఎస్ ఓ ప్రతి సంవత్సరం ఈ ముఖ్యమైన సర్వేను నిర్వహిస్తుందన్నారు. అదనపు డైరెక్టర్ పి ఎల్ ఎఫ్ ఎస్ సర్వే కోసం ఎంపిక చేయబడిన గృహాలను సందర్శించివారితో మాట్లాడి, సిబ్బంది డేటా ఎంట్రీ ప్రక్రియను సమీక్షించారు. ఎన్ ఎస్ ఓ సిబ్బంది గణాంక సేకరణలో పారదర్శకత, గోప్యత మరియు కచ్చితత్వం యొక్కప్రాముఖ్యతను తెలిపారు,జాతీయ స్థాయిలో విశ్వసనీయమైన గణాంకాల తయారీకి ఈ క్షేత్రస్థాయి పర్యటనలు చాలా ముఖ్యమన్నారు. సి బి శ్రీనివాసులు, సర్వే ఎన్యుమరేటర్ వై నాగన్న , నరసరాజు , హనుమంతు మరియు వి ఆర్ ఏలు శ్రీను, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు..

# మళ్లీ మొదటికొచ్చిన వివేకా కేసు



కడప, డిసెంబర్ 12 వైఎస్ వివేకా హత్య కేసు క్లైమాక్స్‌లో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు..ఆల్ మోస్ట్ దర్యాప్తు కంప్లీట్..అయినా ఇంకా ఎక్కడో డౌట్ అన్నట్లుగా కొనసాగుతోన్న వివేకా హత్య కేసు వివాదం ఎంతకు కొలిక్కి రావడం లేదు. వివేకా కూతురు సునీత న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. లేటెస్ట్‌గా ఆమె లేవనెత్తిన పలు అంశాలపై దర్యాప్తునకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే వివేకా హత్య కేసులో నిందితుల ఫోన్ కన్వర్జేషన్ కీలక ఆధారంగా మారింది.ఇప్పటికే వివేకా హత్య కేసు తొలి దర్యాప్తు అధికారి సీఐ శంకరయ్యను ఏపీ సర్కార్ డిస్మిస్ చేసింది. వివేకా హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న శంకరయ్య.. సాక్ష్యాధారాలు చేరిపివేస్తున్నా చూస్తూ ఊరుకున్నారన్న ఆరోపణలను ఫేస్ చేస్తున్నారు. అయితే ఈ ఎపిసోడ్ ఇలా ఉండగానే లేటెస్ట్‌గా సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఆసక్తికరంగా మారాయి.వివేకా హత్య కేసులో ఇన్ డీటేయిల్డ్ దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసంపూర్తిగా ఉందని నిందితులు చెప్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సీబీఐ కోర్టును కోరారు సునీతారెడ్డి. వివేకా హత్య కేసులో మిగతా దర్యాప్తు కంటిన్యూ చేయాలంటూ సునీత వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు..కీలక ఆదేశాలు ఇచ్చింది.వివేకా హత్య కేసులో కొన్ని అంశాలపై రీఇన్వెస్టిగేషన్‌కు సీబీఐ కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు డైరెక్షన్‌లో కేసును మళ్లీ విచారించాలని వివేకా కూతురు సునీత సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు..కొన్ని అంశాలపై మాత్రం ఇన్వెస్టిగేషన్‌కు అనుమతులు ఇచ్చింది. ౦2 సునీల్ యాదవ్ బ్రదర్ కిరణ్, వైఎస్ భాస్కర్ రెడ్డి సోదరుడి కుమారుడు అర్జున్ రెడ్డి ఫోన్ సంభాషణపై దర్యాప్తు చేయాలని కోర్టు ఆదేశించింది. నెల రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించింది.సీబీఐ కోర్టు ఉత్తర్వులు ప్రకారం వివేకా హత్య కేసులో మళ్లీ పాక్షిక దర్యాప్తు జరగనుంది. ఆ ఇద్దరి ఫోన్ కన్వర్జేషన్‌పై దర్యాప్తునకు సీబీఐ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ కేసులో సునీత వ్యక్తం చేసిన అన్ని సందేశాలపై కోర్టు విచారణకు అనుమతించలేదు. అంతేకాకుండా పాక్షిక దర్యాప్తును నెలరోజుల్లో పూర్తి చేయాలని కూడా కోర్టు చెప్పడం ఉత్కంఠ రేపుతోంది.అయితే సునీత వ్యక్తం చేస్తున్న డౌట్స్‌పై కోర్టు విచారణకు ఆదేశించకపోవడం..నిందితులకు కాస్త రిలీఫేనన్న చర్చ జరుగుతోంది. హత్య జరిగిన రోజు కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఫోన్ నుంచి వైసీపీ పెద్దలకు ముందే సమాచారం ఇచ్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు సునీత. ఈ విషయంపై దర్యాప్తు జరపలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రిటైర్డ్ ఐఏఎస్ అజేయ్ కల్లం తన వాంగ్మూలంలో ఉదయం 5 గంటలకు హైదరాబాద్ లోటస్ పాండ్‌లో తాము జగన్‌తో సమావేశంలో ఉండగా, భారతి నుంచి జగన్‌కు పిలుపు వచ్చిందని, ఆ తర్వాత జగన్ తమతో వివేకా మరణంపై చెప్పారని అజేయ్ కల్లాం వాంగ్మూలమిచ్చారని గుర్తు చేశారు సునీత.అయితే భారతికి ఎలా సమాచారం వచ్చింది.? ఎవరి నుంచి వచ్చిందన్న అంశంపై సీబీఐ దర్యాప్తు చేయలేదని, ఆ అంశాలపై దర్యాప్తు చేయాలని సునీత కోరారు. కేసు విచారణను సీబీఐ సగంలోనే వదిలేసిందని, నిందితులు పొంతన లేని వాంగ్మూలాలు ఇవ్వడంపైనా సీబీఐ దృష్టిపెట్టలేదని సునీత అభ్యంతరం వ్యక్తం చేశారు.అయితే కోర్టు మాత్రం సునీత లేవనెత్తిన అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం అర్జున్ రెడ్డి, కిరణ్ యాదవ్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలపైనే దర్యాప్తునుకు ఆదేశించింది. హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1.42 గంటల సమయంలో కిరణ్ యాదవ్ నుంచి అర్జున్ రెడ్డికి..వివేకా సర్ చనిపోయాడనే మెసేజ్ వెళ్లిందని సీబీఐ గుర్తించింది. కానీ, ఆ మెసేజ్‌పై దర్యాప్తు చేయలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు కోర్టు తీర్పుతో ఈ విషయంపైనే దర్యాప్తు కొనసాగనుంది.

## ప్రతి వ్యక్తికి ఆరోగ్యం మొదటి ప్రాధాన్యం కావాలి

### - ది అపోలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు

చిత్తూరు, డిసెంబర్ 12: యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డేను పురస్కరించుకుని ది అపోలో యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆరోగ్య వ్యవస్థల బలోపేతం, ఆరోగ్య అవగాహన, వైద్య సేవల అందుబాటు వంటి అంశాలపై దృష్టి సారించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు విలువైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు మాట్లాడుతూ, “ప్రతి వ్యక్తి ముందుగా తన ఆరోగ్యానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముందస్తు జాగ్రత్తలు ఎంతో కీలకం” అని అన్నారు. అలాగే హెల్త్ సర్వీసులు, ఇన్సూరెన్స్ పాలసీ వంటి అంశాలపై ప్రతి ఒక్కరికి స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. ఆరోగ్య రంగంలోని సమగ్ర జ్ఞానాన్ని అందించడంలో అపోలో గ్రూప్ సరైన వేదికగా నిలుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి ఫీల్డ్‌లోకి అడుగుపెడుతున్న విద్యార్థులు సేవాభావంతో సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపొందించాలని రిజిస్ట్రార్ సూచించారు.ముఖ్య వక్తగా పాల్గొన్న స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి వ్యక్తికి నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, ఈ బాధ్యత ప్రభుత్వాలు మరియు ఆరోగ్య సంస్థలపైన ఉందని పేర్కొన్నారు. ఆరోగ్య సేవల్లో సమాన హక్కు, ఆర్థిక భద్రత, బలమైన వైద్య వ్యవస్థలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లిక్కర్ కేసు... జయచంద్రారెడ్డి అరెస్ట్

విజయవాడ, డిసెంబర్ 12 ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఎట్టకేలకు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ భారీ కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రారెడ్డిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న ఆయన్ను బెంగళూరులో అదుపులోకి తీసుకుని, విచారణ నిమిత్తం రాష్ట్రానికి తరలిస్తున్నారు. ఈ అరెస్టుతో కేసు విచారణ తుది దశకు చేరుకుందని భావిస్తున్నారు.ములకలచెరువు కేంద్రంగా సాగిన ఈ నకిలీ మద్యం దందా కేవలం ఒక చిన్న తరహా నేరం కాదు. ఇది ఒక వ్యవస్థీకృత నేరంగా ఎక్సైజ్ శాఖ గుర్తించింది. ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ మద్యాన్ని తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. ఈ దందా వెనుక ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్ధన్ రావుకు, జయచంద్రారెడ్డికి మధ్య ఉన్న చీకటి ఒప్పందాలే ఈ సామ్రాజ్యం విస్తరించడానికి కారణమని దర్యాప్తులో తేలింది.పోలీసుల రిమాండ్ రిపోర్ట్, ప్రాథమిక విచారణ ప్రకారం జయచంద్రారెడ్డి పాత్ర ఈ కేసులో చాలా కీలకం. నకిలీ మద్యం తయారీకి అవసరమైన భారీ పెట్టుబడిని, మౌలిక వసతులను సమకూర్చడంలో జయచంద్రారెడ్డి ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు



ఉన్నాయి. తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, అధికారుల కళ్లు గప్పి ఈ దందాను నిరాటంకంగా సాగించడంలో అద్దేపల్లి జనార్ధన్ రావుకు అండదండలు అందించారని పోలీసులు పేర్కొన్నారు. కేవలం పెట్టుబడికే పరిమితం కాకుండా, మద్యం తయారీ, రవాణా వ్యవహారాలన్నీ జయచంద్రారెడ్డి కనుసన్నల్లోనే సాగినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది.జయచంద్రారెడ్డి అరెస్ట్ రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించింది. తద్వారా అవినీతి, అక్రమాల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్టానం స్పష్టమైన సంకేతాలిచ్చింది. వాస్తవానికి ఎన్నికల ముందే జయచంద్రా రెడ్డి వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. టీడీపీ తరపున తంబళ్లపల్లె నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి, నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతోంది. సొంత పార్టీకి చెందిన వారైనప్పటికీ, తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పడానికి ఈ అరెస్ట్ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఈ కేసులో ఇప్పటివరకు 31 మందిని అరెస్ట్ చేయగా, జయచంద్రారెడ్డి అరెస్టుతో ఆ సంఖ్య 32కి చేరింది. ఆయన్ను మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి లోతుగా విచారించనున్నారు .ములకలచెరువు ఘటన కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ఎక్సైజ్ వ్యవస్థలోని లోసుగులను, రాజకీయ నాయకుల అండతో చెలరేగిపోయే మాఫియా తీరును బయటపెట్టింది. జయచంద్రారెడ్డి అరెస్ట్ ఈ కేసులో న్యాయం జరగడానికి, భవిష్యత్తులో ఇటువంటి ప్రాణాంతక దందాలు పుట్టకుండా అడ్డుకట్ట వేయడానికి ఒక కీలక ముందడుగు. ఇప్పుడు అందరి దృష్టి మదనపల్లెలో జరగబోయే విచారణపైనే ఉంది.

## సంక్రాంతి తర్వాత గ్రామం తరలింపు

శ్రీకాకుళం, డిసెంబర్ 12 శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు పనులు వేగవంతం అయ్యాయి. పునరావాస గ్రామాన్ని సంక్రాంతి తర్వాత తరలించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఆర్డీవో పనులను పరిశీలించి ఆలస్యంపై అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు మూలపేట పోర్ట్ నిర్మాణంపై కాంట్రాక్టు సంస్థ ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేసింది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా గడువు పొడిగింపు కోరగా.. 2026 నవంబర్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం షరతు విధించింది.శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్ట్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. అయితే మూలపేట పోర్టు పునరావాస గ్రామం తరలింపుపై క్లారిటీ వచ్చింది. సంక్రాంతి పండుగ తర్వాత నౌపడ పునరావాస కాలనీకి మూలపేట పోర్ట్ పునరావాస గ్రామాన్ని తరలించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. నౌపడలోని ఆర్అండ్ఆర్ కాలనీలో జరుగుతున్న పనులను ఆర్డీవో ఎం కృష్ణమూర్తి స్వయంగా పరిశీలించారు. పునరావాస పనుల్లో ఆలస్యం జరుగుతోందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్కూల్, పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాల విషయంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పనులు ఎప్పుడు మొదలుపెడతారని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు.స్కూల్, పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల పనులు ప్రారంభించడానికి ఎంత టైం కావాలని మండిపడ్డారు. వారం రోజుల్లోపు ఆర్అండ్ఆర్ కాలనీలో ఎట్టి పరిస్థితుల్లో అన్ని పనులు ప్రారంభం కావాలని ఆర్డీవో ఆదేశించారు. నౌపడలో కాలనీలో ఇంటింటికీ కుళాయి పాయింట్లతో పాటుగా జనాలకు అవసరమైన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో ఎం కృష్ణమూర్తి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామకృష్ణకు సూచించారు. మూలపేటలో ఉంటున్న 75 మంది నిరుపేదలను గుర్తించామని.. వారందరికీ ఉచితంగా ఇంటి నిర్మాణ సామగ్రి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాదు పునరావాస కాలనీలో నాలుగు చెరువులను అభివృద్ధి చేస్తామన్నారు. కాలనీ వాసుల కోసం నౌపడలో శ్మశానవాటిక పనులు కూడా త్వరలోనే చేపడతామన్నారు ఆర్డీవో కృష్ణమూర్తి.మూలపేట పోర్టు నిర్మాణంలో జాప్యంపై కాంట్రాక్టు సంస్థ మరి కొన్ని రోజులు గడువు కోరింది. తాము పోర్టు నిర్మాణాన్ని అనుకున్న సమయానికి పూర్తి చేయలేకపోవడానికి ప్రకృతి వైపరీత్యాలను కారణంగా చూపింది. తుఫాన్లు, ఎడతెరిపిలేని వర్షాలు తమ పనులకు ఆటంకం కలిగించాయని సంస్థ పేర్కొంది. మూలపేట పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి తమకు అదనంగా 409 రోజుల సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని పరిశీలించి, కాంట్రాక్టు సంస్థకు గడువు పొడిగించడానికి అంగీకరించింది. అయితే, పోర్టు నిర్మాణాన్ని తప్పనిసరిగా 2026 నవంబరు 30 నాటికి పూర్తి చేయాలని షరతు విధించింది. నిర్మాణంలో జరిగిన జాప్యం వల్ల పెరిగిన అదనపు ఖర్చులను తాము భరించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాదు ఈ పోర్ట్ నిర్మాణ పనుల్ని మరింత వేగవంతం చేశారు.. వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు పోర్టు పనుల్ని పరిశీలించారు.శ్రీకాకుళం జిల్లాలో కీలకమైన మూలపేట పోర్ట్ పనులు వేగవంతం అయ్యాయి. పోర్ట్ నిర్మాణంలో కీలకమైన వాటర్ బ్రేక్ తొలి దశ పూర్తయింది. 2,300 మీటర్ల సౌత్ వాటర్ బ్రేక్ వాల్, 580 మీటర్ల నార్త్ వాటర్ బ్రేక్ వాల్ నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం కొండ రాళ్లు, ఇండో పార్ట్స్ అమరిక పనులు జరుగుతున్నాయి. షిప్‌లు నిలిపే బెర్తుల నిర్మాణం కూడా వేగంగా సాగుతోంది. పోర్ట్ నిర్మాణంలో భాగంగా, బెర్త్‌ల వద్ద కాలువలు తవ్వడానికి రోజుకు 30 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని మూడు డ్రెడ్జింగ్ యంత్రాలతో తొలగిస్తున్నారు. త్వరలోనే అత్యాధునిక డ్రెడ్జర్లను విదేశాల నుంచి తీసుకురానున్నారు. ఈ డ్రెడ్జర్లు మరింత వేగంగా, సమర్థవంతంగా మట్టిని తొలగించడంలో సహాయపడతాయి.షిప్‌లు నిలిపే బెర్తుల నిర్మాణ పనులు ఊపందుకున్నాయి.. ప్రస్తుతం పైలింగ్ దశ నుంచి బీమ్స్ దశకు వచ్చింది. పిల్లర్లను నాలుగు బెర్తుల్లో 64 మీటర్ల లోతు నుంచి ఏర్పాటు చేశారు. తూర్పు వైపున మూడు జనరల్ బెర్తులు, పశ్చిమాన ఒక కోల్ బెర్త్ నిర్మించనున్నారు. ఇప్పటికే రెండు జనరల్ బెర్తుల పనులు దాదాపు పూర్తయ్యాయి. అంతేకాదు కోల్ బెర్త్ పైలింగ్ పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ పోర్ట్ నిర్మాణం పూర్తయితే, శ్రీకాకుళం జిల్లాకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో మూలపేట పోర్టు నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పోర్ట్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. పోర్టు నిర్మాణంలో 60 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. అనుకున్న సమయానికి పోర్టును అందుబాటులోకి తీసుకొస్తామని చెబుతున్నారు. పోర్టుకు వెళ్లే రోడ్డు నిర్మాణంపై కూడా ఫోకస్ పెట్టారు.. ఈ మేరకు అక్కడ గ్రావెల్ పనులు పూర్తయ్యాయి. నౌపడలో ఒక ఫ్లైఓవర్, క్రీక్ దగ్గరకు దారిని ఏర్పాటు చేయాల్సి పోర్టు నుంచి రైల్వే ట్రాక్ లైన్ కోసం మట్టి చదును చేసే పనులు స్పీడ్ అందుకున్నాయి. కూర్మనాథపురం, యామలపేట, పోతునాయుడుపేట, కోటపాడు గ్రామాల్లో ఈ పనులు జరుగుతున్నాయి. నౌపడలో విద్యుత్ సౌకర్యం కోసం స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. పోర్టుకు సంబంధించిన పరిపాలన భవనాలు, నాలుగు పెద్ద గోదాముల నిర్మాణం ప్రారంభమైంది. త్వరలో ట్రయల్ రన్ నిర్వహించాలని భావిస్తున్నారు.

## చంద్రబాబు తర్వాతే లోకేష్, పవన్

విజయవాడ, డిసెంబర్ 12, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపాలనలో ప్రతి నిర్ణయం గణాంకాలకు ఆధారపడిందనే విషయం అధికార యంత్రాంగం మాత్రమే కాదు, ప్రజలకూ తెలిసిందే. మాటలు కాకుండా వాస్తవాలు, డేటా ఆధారిత వివరాలు ప్రజల ముందు ఉంచడం ఆయన ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పద్ధతి. ఇదే విధానంతో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో కూడా సీఎం చంద్రబాబు వివిధ శాఖల ఫైల్ క్లియరెన్స్ వివరాలను బహిర్గతం చేశారు. ఎవరు ఎంత వేగంగా ప్రజాసంబంధ ఫైళ్లను పూర్తి చేశారో అంకెలతో వివరించడంతో అధికారులు, మంత్రులు అందరూ మరింత అప్రమత్తమయ్యారు.మంత్రుల పనితీరును పరిశీలిస్తూ విడుదల చేసిన ఈ సమాచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరో స్థానంలో ఉండడం ప్రత్యేకంగా కనిపించింది. ఆయన తరువాత స్థానాల్లో నారా లోకేష్ తొమ్మిదవ స్థానంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పదకొండవ స్థానంలో ఉన్నారు. అయితే ఈ ముగ్గురికంటే ముందుగా ఐదుగురు మంత్రులు ఫైళ్ల పరిశీలనలో వేగం ప్రదర్శించడం గమనించదగిన విషయం. మొదటి స్థానాన్ని డోలా బాల వీరాంజనేయ స్వామి దక్కించుకున్నారు. ప్రజల నుండి వచ్చిన ఫైళ్లను ఆయన సగటుగా రెండు రోజులు 41 నిమిషాల్లో పరిష్కరించడం ఈ ర్యాంక్‌కు ప్రధాన కారణం. మొత్తం 651 ఫైళ్లను క్లియర్ చేసి ముందంజలో నిలిచారు.ఆ తరువాత స్థానాల్లో నిమ్మల రామానాయుడు, ఎన్.ఎమ్.డి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, పొంగూరు నారాయణ ఉన్నారు. అదే సమయంలో ఫైల్ క్లియరెన్స్ లో ఆలస్యంగా ఉన్న చివరి ఐదు స్థానాలను కొలుసు పార్థసారథి నాదెండ్ల మనోహర్ , పయ్యావుల కేశవ్ , కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆక్రమించారు.సమీక్షలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సేవలను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా అందించేలా వ్యవస్థ సిద్ధం అవుతుందని చెప్పారు. కొంతమంది శాఖలు ఇప్పటికీ భౌతిక విధానంలో సేవలు అందిస్తున్నాయని, వెంటనే డిజిటల్ పద్ధతులకు మారాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ఏ సేవకైనా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా “మనమిత్రా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తెస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ సేవల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలనీ కూడా ఆదేశించారు.డేటాను ఆధారంగా చేసుకుని పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, వేగవంతమైన ఫైల్ క్లియరెన్స్‌తో పారదర్శకతకు మరొక మెట్టు వేసినట్లు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మీకు స్మార్ట్ రేషన్ కార్డు

ఏలూరు, డిసెంబర్ 12 ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజలకు సులభంగా, పారదర్శకంగా రేషన్ అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అక్రమార్కులకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆగస్టు నుంచి వీటిని పంపిణీ చేస్తోంది ఏపీ. ఇప్పటికే చాలా వరకు పంపిణీ చేసింది.గ్రామ, వార్డు సచివాలయాల్లో అధికారులకు అప్పగించే బాధ్యతను ఇచ్చింది. అంతేకాదు వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. ఈ నెల 15వ తేదీ వరకు పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. అయితే చాలా మంది లబ్ధిదారులు ఇంకా వాటిని తీసుకోలేదు. వేలాది కార్డులు పంపిణీ చేయలేదు. 15వ తేదీ తర్వాత వాటిని కమిషనరేట్‌కు పంపనున్నారు.గడువు దగ్గరకు వచ్చినా.. సరే అర్హులైన కొందరు స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకోలేదు. ఇంకా చాలా కార్డులు పంపిణీ కోసం ఎదురుచూస్తున్నాయి. కొందరికి కార్డులు తీసుకోవాలని సమాచారం ఇస్తున్నా స్పందించడం లేదని అధికారులు చెబుతున్నారు. సచివాలయ సిబ్బంది, డీలర్లు వారికి ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసిన కొన్ని ప్రాంతాల్లో కుదరడం లేదు.అయితే ప్రస్తుతం అందుబాటులో లేకుండా ఉన్నవారు స్మార్ట్ రేషన్ కార్డు తీసుకోకపోవడంపై ఆందోళనలో ఉన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గడువు ఈ నెల 15వ తేదీతో ముగుస్తుంది. ఒకవేళ కార్డులు తీసుకోకుంటే రద్దు చేస్తారని చాలా మంది అపోహలో ఉన్నారు. కానీ ప్రభుత్వం ఆ విధంగా చేయదు.సచివాలయాల్లో చిరునామాతోపాటుగా స్మార్ట్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. చిరునామాకు రేషన్ కార్డు పంపిస్తారు. ఈ పోస్ యంత్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను స్వైప్ చేయగానే.. లబ్ధిదారుల వివరాలు కనెక్ట్ అవుతాయి. బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్, ఐరిస్ స్కాన్ ద్వారా కూడా స్కాన్ చేసి సరకులు అందిస్తారు.

## ట్రాఫిక్ సమస్యలకు చెక్

తిరుపతి, డిసెంబర్ 12 తిరుపతి అభివృద్ధికి తగ్గట్టుగానే ట్రాఫిక్ కూడా భారీగా పెరుగుతోంది. స్థానికంగా విస్తరిస్తున్న నగరం, వివిధ ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వస్తున్న భక్తుల వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఇబ్బంది పెడుతోంది. అందుకే ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సిద్ధమవుతోంది తుడా. దీనికి సంబంధించిన ప్రక్రియను కూడా ప్రారంభించింది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి అధికారులతో కలిసి తిరుపతిలో పర్యటించారు. ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదించిన ప్రాంతాల్లో తిరిగి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. తిరుపతి గ్రామీణ, చంద్రగిరి,రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాల్లో ప్రాంతాలను ఆయన చెక్ చేశారు. దాదాపు 90 కిలోమీటర్ల మేర ఈ ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రాంతాల్లో సర్వే కూడా ప్రారంభించారు. 2014లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వైకుంఠ మాల పేరుతో ఈ ఔటర్ రింగ్‌రోడ్డును ప్రతిపాదించారు. అప్పట్లో ఇది ప్రతిపాదన దశలోనే ఆగిపోయింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దీనిని పక్కన పెట్టేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తిరుపతిపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరం రూపు రేఖలు మార్చేయాలని చూస్తోంది. అందుకే రోడ్ల అభివృద్ధితోపాటు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంది. ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న తిరుపతికి భక్తులతోపాటు



పర్యాటకులు భారీగా తరలి వస్తుంటారు. వచ్చిన వాళ్లకు ఇబ్బంది లేకుండా ఉండేలా ట్రాఫిక్‌లో సమయం వృథా కాకుండా ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన మళ్లీ తెరపైకి తెచ్చింది. ఇది పూర్తి అయితే తిరుపతికి కొత్త కళ వస్తుందని అంటున్నారు. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు సిద్ధం చేస్తారు. టెండర్లు పిలవనున్నారు.

# కుక్కర్‌లో వండిన అన్నం తింటున్నారా.. అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!



ఇప్పుడు రైస్ కుక్కర్ లో వండడం అలవాటు అయ్యింది. అలాంటి రైస్ ను ఎంతోమంది మెత్తగా చాలా బాగుంటుంది అని ప్రెషర్ కుక్కర్ లో వండుతారు. ప్రెజర్ కుక్కర్ లో వండినప్పుడు.. రైస్ లోని పోషకాలు బయటకుపోయే అవకాశం ఉండదు. దీంతో, పోషకాలు అలానే ఉండటం వల్ల.. ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ప్రెజర్ కుక్కర్ లో అన్నం చెమ్మలేకుండా, రుచిగా ఉంటుంది. అయితే, ప్రెషర్ కుక్కర్ లో వండిన అన్నం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా.. కొందరిలో ఈ సందేహం ఉంది. దీని పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. సాధారణ పద్ధతిలో కాకుండా ఇప్పుడు ఎక్కువగా ఎలెక్ట్రిక్ ప్రెషర్ కుక్కర్‌లో అన్నం వండు తున్నారు. ఈజీగా ఉండడంతో చాలా మంది ఈ పద్ధతినే ఎక్కువగా అనుసరిస్తున్నారు. కుక్కర్ సహాయంతో అన్నం, కూరగాయలు, పప్పులు మొదలైనవన్నీ నిమిషాల మీద ఉడికిపోతాయి. పైగా గ్యాస్ కూడా ఆదా అవుతుంది. ప్రెజర్ కుక్కర్ లో ఆహారం ఉడుకుతున్నప్పుడు ఆవిరి బయటకు వెళ్లదు. ఈ ఆవిరి కాస్తా ఉష్ణోగ్రతగా రూపాంతరం చెంది ఆహారం తొందరగా ఉడకడానికి సహాయపడుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద ఆహారం ఉడుకుతుంది కాబట్టి ఇది ఆరోగ్యానికి మంచి ది కాదని కొందరు చెబుతారు. కాగా, ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్నా చాలా తొందరగా ఉడికిపోతుంది కాబట్టి ఇది ఆరోగ్యం అని మరికొందరు అంటారు. ఇలా కుక్కర్ వంట గురించి విభిన్న వాదనలు ఉన్నాయి. అయితే కుక్కర్లో వండే ఆహారాన్ని బట్టి దాని ఫలితాలుంటాయని అంటున్నారు. అయితే, పిండిపదార్థాలను ఇలా ప్రెజర్ కుక్కర్లో ఉడికించినప్పుడు యాక్రిలామైడ్ అనే రసా యనం ఏర్పడుతుందనే వాదన ఉంది. ప్రతిరోజూ కుక్కర్లో వండిన అన్నాన్ని తింటే యాక్రిలామైడ్ కారణంగా నాడీ సంబంధ జబ్బులు చాలా తొందరగా చుట్టుముడతాయనే అభిప్రాయం ఉంది. కాగా, ఆహారనిపుణులు మాత్రం వంట చేయడానికి కేవలం కుక్కర్ వినియోగం మీద ఆధార పడ కుండా ఇతర పద్ధతుల్లో వంట చేయడానికి మెల్లిగా అలవాటు పడాలి. తినే ఆహారం రుచిగా ఉందా లేదా అన్నదే కాకుండా..ఎలా వండారనేది కూడా అందరూ తెలుసుకోవలసిన ముఖ్య విషయంగా సూచిస్తున్నారు. ఇక.. ఎలక్ట్రిక్ ప్రెషర్ కుక్కర్‌లో వండిన అన్నం ఆరోగ్యానికి మంచిది కాదనేది కొందరి వాదన. అయితే.. ప్రెషర్ కుక్కర్ లో ఉడకడంవల్ల.. బియ్యం, నీళ్లలోని హానికర బ్యాక్టీరియా నాశనమైపోయి.. అన్నం రుచిగా ఉంటుందని చెబుతున్నారు. అంతేకాదు కుక్కర్‌లో వండిన అన్నంలో పిండి పదార్థం తొలగిపోతుందట. అందువల్ల ఫ్యాట్ కంటెంట్ తక్కువగా ఉంటుందని.. ఫలితంగా ఊబకాయం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని చెబుతున్నారు.

## ఈ 'ఉల్లి నూనె' తో జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.. ఎలా తయారు చేయాలి..?

మనిషి అందాన్ని నిర్వచించడంలో జుట్టు ప్రధానమైనది. జుట్టు ఒత్తుగా ఉన్నవాళ్లు సహజంగానే అందంగా కనిపిస్తారు. అయితే మారుతున్న జీవనశైలి, ఆహార అలవాట్లు, పని ఒత్తిడి, కాలుష్యం, వాతావరణ మార్పులు.. ఒక్కటేమిటి ఇలా చాలా కారణాల వల్ల చిన్న వయసు నుంచే జుట్టు ఊడిపోవడం చూస్తుంటాం. పాతికేళ్లకే బట్టతల సమస్యతో బాధపడుతున్నవాళ్లు మనచుట్టూ ఎందరో ఉన్నారు. ఇక జుట్టను కాపాడుకోవడం కోసం రకరకాల షాంపోలను,



ఇతర హెయిర్ ఆయిల్ ను వాడుతుంటారు. వాటితో కొత్త సమస్యలు వచ్చిపడుతుంటాయి. అయితే ఇంట్లోనే సులభంగా ఉల్లి నూనెను తయారు చేసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఉల్లి నూనెతో జుట్టు ఒత్తుగా పెరుగుతుందని వివరిస్తున్నారు. మరి ఉల్లి నూనె తయారీకి కావాల్సిన పదార్థాలు ఓ సారి చూస్తే.. ఉల్లిపాయలు 2, నువ్వుల నూనె ఒక కప్పు, అలాగే కొబ్బరి నూనె ఒక కప్పు.. అంతే కేవలం మూడు పదార్థాలతోనే ఎంచక్కా ఇంట్లోనే ఈ ఉల్లి నూనెను తయారీ చేసుకోవచ్చు. ఉల్లి నూనె తయారీ విధానం చూస్తే.. ముందుగా పెద్ద ఉల్లిపాయలను తీసుకుని పొట్టు తీసేసి పెద్ద పెద్ద ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఈ ముక్కలను మిక్సీలో వేసి పేస్టు మాదిరి చేసుకోవాలి. కావాలంటే అందులో కొద్దిగా కొబ్బరి నూనె కూడా యాడ్ చేసుకోవచ్చు. ఇక స్టవ్ ఆన్ చేసి గిన్నె పెట్టి అందులో ఉల్లిపాయల పేస్టు, మిగతా కొబ్బరి నూనె, నువ్వుల నూనె వేసి బాగా కలుపుకోవాలి. అలాగే పెద్ద మంటపైన పెట్టి ఒక పొంగు వచ్చాక.. సిమ్ లో పెట్టి 30 నిమిషాల పాటు మరిగించుకోవాలి. మరిన్ని కనుగొనండి ట్రావెల్ గైడ్ తెలంగాణ వార్తలు క్రీడా వార్తలు అంతర్జాతీయ వార్తలు జాతీయ వార్తల సబ్స్క్రిప్షన్ ఈ క్రమంలో ఉల్లిపాయలోని ఔషధ గుణాలన్నీ నూనెలోకి చేరతాయి. ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసి నూనె చల్లబడే దాకా పక్కన పెట్టాలి. నూనె చల్లారాక ఒక శుభ్రమైన క్లాత్ తీసుకుని ఈ నూనెను గాలి చొరబడని డబ్బాలోకి వడకట్టి ఫ్రిజ్ లో పెట్టుకోవాలి. అలా ఈ నూనెను మూడు నుంచి నాలుగు నెలలపాటు ఉపయోగించుకోవచ్చు అని నిపుణులు చెబుతున్నారు.

## గుమ్మడి కాయ హల్వా ఎలా చేయాలంటే..?

తీపి వంటల్లో హల్వాకు ప్రత్యేక క్రేజ్ ఉంది. క్యారెట్, బ్రెడ్, సుజీ హల్వాలు మనందరికీ సుపరిచితం. అయితే ఆరోగ్యకరమైన పదార్థాలతో రుచికరమైన వంటకం చేయాలనుకునే వారికి గుమ్మడికాయ హల్వా ఒక మంచి ఛాయిస్ అవుతోంది. ఇది ఎప్పుడైనా తినగలిగే తీపి వంటకం మాత్రమే కాకుండా.. పండుగలు, శుభకార్యాల కోసం ప్రత్యేక రుచిని అందిస్తుంది. గుమ్మడికాయను 'సూపర్ ఫుడ్' అనడానికి కారణం అందులో ఉన్న ఫైబర్, బీటా కెరోటిన్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-ం, అ లు. గుమ్మడికాయ జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా.. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి సహాయపడుతుంది. అలానే చర్మానికి నిగారింపు తీసుకు రావడంతో పాటు హల్వా రూపంలో పోషకాలను మరింత రుచిగా శరీరానికి అందిస్తాయి. ఈ ప్రత్యేక గుమ్మడికాయ హల్వా రెసిపీని ఇంట్లో సులభంగా ఎలా తయారు చేయాలో మీకోసం ప్రత్యేకంగా.. '



తయారీకి కావాల్సిన పదార్థాలు.. గుమ్మడికాయ -½ కిలో నెయ్యి - 1 కప్పు జీడిపప్పు - 10 చక్కెర - 1 కప్పు యాలకుల పొడి -½ చెంచా దోస గింజలు - 1 చెంచా ఉప్పు - చిటికెడు కావాలంటే ( బాదం, కిస్మిస్, కుంకుమపువ్వు (అదనపు రుచికి) ) గుమ్మడికాయ హల్వా తయారీ విధానం.. ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కోయాలి. లోపలి గింజలను పూర్తిగా తీసేయాలి. పై తొక్కను తొలగించి సన్నగా తురుమాలి. తురిమిన గుమ్మడికాయను 10 నిమిషాలు మూత పెట్టి ఉంచితే దాని మృదుత్వం పెరుగుతుంది. పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి వేడెక్కించాలి. జీడిపప్పులను వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించి పక్కన పెట్టాలి. కావాలంటే కిస్మిస్‌నూ వేయించుకోవచ్చు. అదే పాన్‌లో మరో 2-3 స్పూన్ల నెయ్యి వేసి తురిమిన గుమ్మడికాయ జోడించాలి. మృదువుగా అయ్యే వరకు 15-20 నిమిషాలు వేయించాలి. వాసన మారి, నీరు ఆవిరైపోతే సరైన దశ. గుమ్మడికాయ పూర్తిగా ఉడికిన తర్వాత చక్కెర జోడించాలి. చక్కెర కరుగుతూ మిశ్రమం చిక్కగా మారుతుంది. ఈ దశలో కొద్దికొద్దిగా నెయ్యి చేర్చితే హల్వాకు అద్భుతమైన రుచి వస్తుంది. ఇప్పుడు యాలకుల పొడి, దోస గింజలు కలపాలి. రుచిని మరింత పెంచడానికి చిటికెడు ఉప్పు తప్పనిసరిగా వాడాలి. కావాలంటే కుంకుమపువ్వు పాలు కొంచెం పోసి కలిపితే రంగు, రుచి రెండూ మెరుగవుతాయి. పూరీలు, రోటీలతో కూడా సైడ్ డిష్‌గా తీసుకోవచ్చు. పండుగలలో ప్రసాదంగా పెట్టుకోవడానికి పర్ఫెక్ట్ ఆప్షన్.

# ఫ్రిజ్ లో పెట్టిన కోడిగుడ్లను తింటున్నారా.. అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!

కోడిగుడ్డు. శరీరానికి కావాల్సి పోషకాలు అందిస్తుంది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న ఆహార పదార్థాల్లో గుడ్డు ఒకటి. తాజా పరిస్థితుల్లో గుడ్లను తినడం అవసరం కూడా. రోగ నిరోధక శక్తిని పెంచడంలో వాటికి సాటేది లేదు. అయితే, చాలా మంది మార్కెట్ నుండి తెచ్చిన గుడ్లను నేరుగా ఫ్రిజ్‌లో పెట్టి నిల్వ చేస్తారు. పదార్థాలను ఫ్రిజ్ లో ఉంచి తినటం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాగా, గుడ్ల విషయంలోనూ పలువురిలో అపోహలు ఉన్నాయి. ఫ్రిజ్ లో గుడ్లు ఎన్ని రోజుల ఉంచవచ్చు.. అసలు ఫ్రిజ్ లో నిల్వ చేసిన గుడ్లు ఆరోగ్యానికి మంచిదేనా అనే ప్రశ్నలకు నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. సాధారణంగా ప్రతీ ఇంటా గుడ్లను ఫ్రిజ్ లో వినియోగించటం కనిపిస్తుంది. గుడ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలనే ఉద్దేశంతో వాటిని ఫ్రిజ్‌లో పెడతారు. అయితే, గుడ్లను ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచి తినడం వల్ల, ఆరోగ్య సమస్యలు పెరిగే



అవకాశం ఉందని అధ్యయనాలు నిరూపించాయి. గుడ్లను ఫ్రిజ్‌లో ఎక్కువ రోజులు నిల్వ చేయడం వల్ల వాటిలోని పోషకాలు చాలా వరకు పోతాయని పరిశోధనలు చెబుతున్నాయి. దీనివల్ల గుడ్ల ద్వారా శరీరానికి లభించే ప్రయోజనాల కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని, ఇతర ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే, సాధ్యమైనంత వరకు గుడ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా ఉండటం మంచిది. తప్పనిసరి అయితే, చాలా తక్కువ సమయం మాత్రమే ఫ్రిజ్‌లో ఉంచాలని సూచిస్తున్నారు. ఎక్కువ రోజులు గుడ్లను ఫ్రిడ్జ్?లో నిల్వ ఉంచి తినడం వల్ల.. వాటి పోషకాలు అందకపోగా.. ఇతర అనారోగ్య సమస్యలు ఎటాక్ చేసే అవకాశాలు ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే వీటిని ఫ్రిడ్జ్?లో ఎంత తక్కువ ఉంచితే అంత మంచిది. గుడ్లను ఫ్రిజ్‌లో 3 లేదా 5 వారాలకు మించి నిల్వ చేయకూడదు. నిల్వ చేసినా ఫ్రిజ్ దిగువ భాగాన.. ఒక బాక్స్‌లో పెట్టి స్టోరేజ్ చేయాలి. ఫ్రిజ్‌లో నిల్వ చేసే ముందు గుడ్లను శుభ్రంగా నీటిలో కడిగి పెట్టాలి. అప్పటి ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు అవసరమైన వరకు గుడ్లను తెచ్చుకొని వినియోగించటం ద్వారా పోషకాలు ఉంటాయని.. ఫ్రెష్ గుడ్లు వినియోగం పెరుగుతుందని చెబుతున్నారు. కాగా.. ఎక్కువ రోజులు ఫ్రిజ్ లో ఉంచకుండా.. అవసరం మేర వరకు వినియోగిస్తే సమస్యలు ఉండవని చెబుతున్నారు.

# ప్రొటీన్ల కోసం శాకాహారులకు బెస్ట్ ఆప్షన్..!!



చిక్కుడుకాయలు రుచికరమైనవే కాదు, పోషకాల గని కూడా. వీటిని "సూపర్‌ఫుడ్" గా పిలుస్తారు. మొక్కల ఆధారిత ప్రోటీన్, ఫైబర్, అవసరమైన విటమిన్లతో నిండిన చిక్కుడుకాయలు గుండె ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడతాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. బరువు నియంత్రణలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. చిక్కుడుకాయలలో విటమిన్ సీ, కాల్షియం, ఐరన్, ఫోలేట్లు, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, భాస్వరం, పొటాషియం, కోలిన్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ శరీరానికి అవసరమైనవే. ముఖ్యంగా శాకాహారులకు ఇదొక అద్భుతమైన ఎంపిక. మధ్యాహ్న భోజనంలో చిక్కుడుకాయలను చేర్చుకోవడం వల్ల ప్రోటీన్ సంబంధిత పోషకాహార లోపాన్ని ఎదుర్కోవచ్చు. చిక్కుడుకాయలలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ సమృద్ధిగా ఉన్నాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్ కొలెస్ట్రాల్‌ను గణనీయంగా తగ్గిస్తాయి. ఎముకల ఆరోగ్యానికి చిక్కుడుకాయలు చాలా ముఖ్యమైనవి. వీటిలో కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ కే వంటి పోషకాలు పుష్కలం. ఇవి బలమైన ఎముకలకు చాలా అవసరం. ఎముకల క్షీణతను నివారించడంలో సహాయపడతాయి. చిక్కుడుకాయలలోని సోయా ఐసోఫ్లేవోన్లు ఎముకల సాంద్రతను పెంచుతాయి. హృదయ సంబంధ వ్యాధులు, స్ట్రోక్, టైప్ 2 డయాబెటిస్‌కు ప్రధాన కారకమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో చిక్కుడుకాయలు సహాయపడతాయి. చిక్కుడుకాయలలోని డైటరీ ఫైబర్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను శరీరంగ్రహించకుండా ఆపుతుంది. తద్వారా మొత్తం కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. అధిక ఫైబర్ ఉండటం వల్ల ఇవి ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. అనవసరమైన స్నాక్స్ తీసుకోవడాన్ని తగ్గిస్తాయి. వీటిలోని అధిక ఫైబర్, ప్రోటీన్ బరువు నియంత్రణలో సహాయపడతాయి. మొక్కల ఆధారిత ప్రోటీన్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, చిక్కుడుకాయలు నిలకడైన ఆహారంలో ఒక ముఖ్యమైన భాగంగా మారాయి. చిక్కుడుకాయలను అయిదు నుంచి ఆరు నిమిషాల పాటు ఉడికించి, నిమ్మరసం, మిరపకాయ ముక్కలు, వెల్లుల్లి కలిపి తినొచ్చు. ఉప్మాలోనూ వీటిని యాడ్ చేసుకోవచ్చు. వేయించిన చిక్కుడుకాయలు కూడా ఆరోగ్యకరమైన స్నాక్. తొక్క తీసిన చిక్కుడుకాయలను వెల్లుల్లి, సోయా సాస్, నువ్వుల నూనెతో వేయించి సాయంత్రం పూట స్నాక్స్ గా తీసుకోవచ్చు.

# రోజూ 50 ఎంఎల్ ఉసిరి రసం తాగండి.. ఈ దీర్ఘకాలిక సమస్యలు పరార్..!!

ఉసిరికాయ. ఆరోగ్య పరంగా మేలు చేస్తోంది. ఉసిరి రసం ఒక వరంలా పని చేస్తుంది. ఈ రసంలో రసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఉసిరి రసం ప్రతీ రోజు 50 ఎంఎల్ తీసుకోవటం ద్వారా ఎన్నో దీర్ఘ కాలిక సమస్యలు నియంత్రణలో ఉంటాయి. అజీర్తి, గుండె సంబంధిత సమస్యలు, షుగర్ లెవల్స్ తో పాటుగా కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. జుట్టు నల్లగా మార్చటానికి సహకరిస్తుంది. దీంతో పాటుగా ఎన్నో ప్రయోజనాలు తులసి రసం ద్వారా అందుతాయి. ఖాళీ కడుపుతో ఉసిరి రసం తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పోషకాల శోషణ సామర్థ్యం మెరుగుపడుతుంది. దీంతో పోషకాల లోపం దరి చేరదు. ఉసిరి రసంలో విటమిన్ సి కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది



రోగనిరోధకశక్తిని బలంగా మార్చుతుంది. ఉసిరి రసం తాగితే సీజనల్ ఇన్ఫెక్షన్ల రిస్క్ తగ్గుతుంది. ఖాళీ కడుపుతో ఉసిరి రసం తాగడం వల్ల జీర్ణ స్రావాల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో జీర్ణ సమస్యలు రావు. మలబద్దకం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా మార్చుతాయి. ఉసిరి తింటే చర్మం ఎలాస్టిసిటీ పెరుగుతుంది. దీంతో ముడతలు తగ్గుతాయి. జుట్టును వేర్ల నుండి సహజంగా నల్లగా మార్చడానికి సహాయపడుతుంది. ఉదయాన్నే ఉసిరి రసం తాగడం వల్ల కిడ్నీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కిడ్నీ సమస్యలను దూరం చేస్తాయి. ఉదయాన్నే ఉసిరి రసం తాగడం వల్ల కాలేయం డీటాక్సిఫై అవుతుంది. ఉసిరి రసం తాగితే కాలేయ వాపు సమస్యలు తగ్గుతాయి. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. మార్నింగ్ ఉసిరి రసం తాగడం వల్ల బరువు తగ్గొచ్చు. ఉసిరి రసంలో కొంచెం మిరియాల పొడి కలిపి తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి.




# మెస్సీతో ఫ్రెండ్లీ మ్యాచ్‌కు సీఎం రేవంత్ రెడీ.. ప్రాక్టీస్ పీక్స్!

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో స్నేహపూర్వక మ్యాచ్ ఆడటానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. డిసెంబర్ 13న హైదరాబాద్‌లో జరగనున్న మెస్సీ 'ఉూయ ున్‌బీతీ బిన్ ఎనిటతిజీ 2025'లో భాగంగా ఈ మ్యాచ్ ఏర్పాటు చేశారు. ఈ కీలక ఈవెంట్‌కు ముందు సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్‌బాల్ నైపుణ్యాలను ప్రదర్శించారు.గురువారం రాత్రి సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ బూట్లు ధరించి మైదానంలోకి దిగారు. వోక్సెన్ యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి ఆయన ప్రాక్టీస్ మ్యాచ్ ఆడారు.



జట్టు జెర్సీ ధరించి ఉత్సాహంగా ఆడిన సీఎం, ఈ మ్యాచ్‌పై తన ఆసక్తిని, ఆత్మవిశ్వాసాన్ని చాటారు. ఫుట్‌బాల్ అంటే బాగా ఇష్టపడే సీఎం రేవంత్ రెడ్డి గతంలో కూడా ఓఅఖీఊఖీఆ ఇన్‌స్టిట్యూట్ గ్రౌండ్‌లో వార్మప్ మ్యాచ్ ఆడారు. ఈ ఈవెంట్‌కు సంబంధించిన సన్నాహాల్లో ఆయన చురుకుగా పాల్గొంటున్నారు.మాజీ క్రికెటర్, రాష్ట్ర మంత్రి మహ్మద్ అజారుద్దీన్ గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఆటపై తన ఆసక్తిని వెల్లడించారు. "ఆయన (సీఎం రేవంత్ రెడ్డి) బాగా ఫుట్‌బాల్ ఆడతారు. డిసెంబర్ 13న నా అభిమాన ఆటగాడు లియోనెల్ మెస్సీతో కలిసి ఆయన ఆటలో పాల్గొనడం ఖచ్చితంగా చూస్తారు," అని డిసెంబర్ 8న జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో అన్నారు.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ స్నేహపూర్వక మ్యాచ్ ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆఉఖ) బి. శివధర్ రెడ్డి గురువారం స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. దాదాపు 39,000 మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉన్న ఈ 23 ఎకరాల స్టేడియాన్ని నాలుగు సెక్టార్లుగా విభజించారు. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని డీజీపీ అధికారులను ఆదేశించారు.ఈ హై-ప్రొఫైల్ ఈవెంట్ పట్ల ప్రజల్లో ఉత్సాహం నెలకొన్నప్పటికీ, ప్రతిపక్షాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఎ. మహేశ్వర్ రెడ్డి, సీఎం ఫుట్‌బాల్ పేరుతో వ్యక్తిగత ప్రచారం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. "మెస్సీ జట్టుతో సీఎం ఫుట్‌బాల్ ఆడితే తెలంగాణకు ఏం వస్తుంది?" అని ఆయన ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు వ్యతిరేకంగా శుక్రవారం నిరసన తెలుపుతామని మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు.అయితే అధికార వర్గాల సమాచారం ప్రకారం.. ఈ మ్యాచ్ కోసం స్టేడియం అధికారులు రూ. 50 లక్షలు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, రూ. 100 కోట్లు కేటాయించారన్న వార్తలు అవాస్తవమని తెలంగాణ ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. మెస్సీ పర్యటన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం వల్ల హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడకు ప్రోత్సాహం లభిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# భారత్ ఓటమికి అసలు కారణం: క్వింటన్ డి కాక్ సంచలనం!

భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది. భారత జట్టు టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేజింగ్‌లో భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయి 51 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డికాక్ (90 పరుగులు) విధ్వంసక ఇన్నింగ్స్ ఆడి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్నాడు.



మ్యాచ్ అనంతరం డికాక్ మాట్లాడుతూ.. భారత్ ఎక్కడ పొరపాటు చేసిందో, పిచ్ పరిస్థితులు ఎలా మారాయో వివరించాడు.తమ విజయం తర్వాత డికాక్ మాట్లాడుతూ.. రెండు ఇన్నింగ్స్‌లలో పిచ్ పరిస్థితి మారిపోవడం ప్రధాన వ్యత్యాసమని చెప్పాడు. "భారత జట్టు బ్యాటింగ్‌కు దిగినప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పిచ్‌పై వేగం పెరిగింది. బంతి కూడా వేగంగా కదలడం (ఓనీలవ) మొదలుపెట్టింది. మేము బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, బంతి నెమ్మదిగా ఉంది. తక్కువగా కదులుతోంది. ఈ రెండింటి మధ్య తేడా చాలా ఉంది." అని క్వింటన్ డికాక్ అన్నాడు. భారత కెప్టెన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం వ్యూహాత్మక తప్పిదం అని డికాక్ చెప్పకనే చెప్పాడు.మహారాజా యాదవిందర్ సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో రాత్రిపూట రన్ ఛేజ్ చేయడం చాలా కష్టం. ఐపీఎల్ 2025లో ఇక్కడ జరిగిన 5 రాత్రి మ్యాచ్‌లలో, ఒక్కసారి మాత్రమే ఛేజింగ్ చేసిన జట్టు గెలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ ఫాస్ట్ బౌలర్లకు సహకరిస్తుంది. మంచు ఉన్నప్పటికీ, బ్యాటింగ్ చేయడం సులువు కాదు. ఈ కారణాల వల్ల టాస్ సమయంలో భారత కెప్టెన్ బౌలింగ్ ఎంచుకోవడం పెద్ద తప్పిదమని విశ్లేషకులు భావిస్తున్నారు.తన మెరుపు ఇన్నింగ్స్ గురించి డి కాక్ మాట్లాడుతూ.. తాను ఆడుతున్నప్పుడు ఏం జరుగుతుందో తనకు కూడా తెలియదని, అది సహజంగా జరిగిపోయిందని చెప్పాడు. "నేను క్రీజ్‌లో కుదురుకున్నప్పుడు, దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. మేము తరచుగా ఒకరితో ఒకరం ఆడుతుంటాం, ముఖ్యంగా ఇండియాలో ఎప్పుడూ మంచి పిచ్‌లపై ఆడుతాం." అని అన్నాడు. భారత్ ఈ మ్యాచ్ ఓటమితో సిరీస్‌లో వెనుకబడింది. తదుపరి మ్యాచ్‌లో భారత జట్టు ఏ వ్యూహంతో వస్తుందో చూడాలి.

# హ్యాట్రిక్‌తో అదరగొట్టిన తెలుగోడు!

తెలుగు కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి సంచలనం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి దుమ్మురేపాడు.



శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోరులో కీలకమైన హ్యాట్రిక్ సాధించి ఆంధ్ర జట్టును గెలుపు దిశగా నడిపించాడు. ఆంధ్ర జట్టు కేవలం 112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ.. నితీశ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌ను ఛేజింగ్‌లో ఆదిలోనే దెబ్బతీశాడు.ఆంధ్ర తరఫున ఆడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి తన తొలి టీ20 హ్యాట్రిక్‌ను నమోదు చేసుకున్నాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు వచ్చి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా వికెట్లు తీసి ఈ ఘనత సాధించాడు. హర్ష్ గావ్లీని ఔవుట్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. తరువాత బంతికి హర్‌ప్రీత్ సింగ్ భాటియాను కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపాడు. చివరి బంతికి, ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నితీశ్ రెడ్డి ఈ ట్రిపుల్ స్ట్రైక్‌తో మధ్యప్రదేశ్ స్కోరు 14/3గా మారింది.నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 112 పరుగుల స్వల్ప స్కోరు వద్ద ఆంధ్ర జట్టు ఆలౌట్ అయినప్పటికీ, నితీశ్ ఆ జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. నితీశ్ 27 బంతుల్లో 25 పరుగులు చేసి, ఆంధ్ర జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి దోహదపడ్డాడు. కాగా నితీశ్ ఈ హ్యాట్రిక్‌కు ముందు, తన టీ20 కెరీర్‌లో 37 మ్యాచ్‌లలో కేవలం 8 వికెట్లు మాత్రమే తీశాడు. 2/17 ఉత్తమ ప్రదర్శనగా ఉంది. ఈ హ్యాట్రిక్‌తో నితీశ్ తన బౌలింగ్ పరాక్రమాన్ని నిరూపించుకున్నాడు.

# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ: 17 ఏళ్ల ప్రపంచ రికార్డు బ్రేక్!



భారత యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ యూఏఈతో జరిగిన ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో సంచలనం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ 95 బంతుల్లో 9 ఫోర్లు, 14 సిక్సర్ల సాయంతో ఏకంగా 171 పరుగులు చేశాడు. డబుల్ సెంచరీని కొద్దిలో కోల్పోయినప్పటికీ.. వైభవ్ ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో 17 ఏళ్ల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి చరిత్ర సృష్టించాడు. భారత్ ఇన్నింగ్స్‌లోని 33వ ఓవర్‌లో ఉదిశ్ సూరి బౌలింగ్‌లో ఔటయ్యే సమయానికి వైభవ్ తన పనిని పూర్తి చేశాడు.అండర్-19 వన్డే మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. 2008లో నమీబియాపై ఆస్ట్రేలియాకు చెందిన మైకేల్ హిల్ 12 సిక్సర్లతో 124 పరుగులు చేసి నెలకొల్పిన 17 ఏళ్ల రికార్డును వైభవ్ సూర్యవంశీ బద్దలు కొట్టాడు. యూఏఈపై వైభవ్ 14 సిక్సర్లు కొట్టి కొత్త ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఇది ఇండియన్ బ్యాటర్లలో అత్యధిక సిక్సర్ల రికార్డు కూడా.అండర్-19 వన్డే మ్యాచ్‌లలో భారతీయ బ్యాటర్ చేసిన అత్యధిక స్కోరు రికార్డును వైభవ్ సూర్యవంశీ కొద్దిలో కోల్పోయాడు. 2002లో ఇంగ్లాండ్‌పై అంబటి రాయుడు 177 పరుగులు (114 బంతులు) చేసి ఈ రికార్డును ఇప్పటికీ పదిలంగా ఉంచాడు. వైభవ్ కేవలం 6 పరుగుల తేడాతో రాయుడు రికార్డును అధిగమించలేకపోయాడు. అయితే వైభవ్ సూర్యవంశీ అండర్-19 ఆసియా కప్‌లో అత్యధిక స్కోరు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు ఉన్ముక్త్ చంద్ (2012), అర్జున్ ఆజాద్ (2019) పాకిస్తాన్‌పై 121 చొప్పున పరుగులు చేశారు.వైభవ్ సూర్యవంశీ అండర్-19 ఆసియా కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాటర్‌గా నిలిచినప్పటికీ, దురదృష్టవశాత్తు కొద్దిసేపటికే అతని రికార్డును పాకిస్తాన్ ఆటగాడు సమీర్ మిన్హాస్ బద్దలు కొట్టాడు. మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో సమీర్ మిన్హాస్ 177 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌తో వైభవ్ రికార్డును అధిగమించాడు. ఈ టోర్నమెంట్‌లో యువ ఆటగాళ్ల విధ్వంసం ఏ స్థాయిలో ఉందో ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో వైభవ్ సూర్యవంశీ రాబోయే అండర్-19 ప్రపంచ కప్ కోసం బలమైన సంకేతాలు పంపాడు.

# రెజ్లర్ వినేశ్ ఫొగాట్ యూ-టర్న్!



పారిస్ ఒలింపిక్స్‌లో వినేశ్ ఫొగాట్ కనీసం రజత పతకాన్ని ఖాయం చేసుకుని ఫైనల్‌కు చేరుకుంది. ప్రపంచ నంబర్ వన్ రెజ్లర్‌ను కూడా ఓడించింది. అయితే ఫైనల్‌కు ముందు వినేశ్ ఫొగాట్ బరువు నిర్దేశించిన దాని కంటే ఎక్కువగా ఉండటం వల్ల డిస్‌క్వాలిఫై అయింది. దీనిపై పెద్ద వివాదం చెలరేగింది. మెడల్ గెలవాలన్న ఆమె కల చెదిరింది. దీంతో వినేష్ కుస్తీకి రిటైర్మెంట్ ప్రకటించి ఆ తర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. కాంగ్రెస్‌లో చేరి హర్యానాలోని జులనా నుంచి బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్‌పై విజయం సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందింది.తాజాగా వినేశ్ ఫొగాట్ తన నిర్ణయాన్ని మార్చుకుని రెజ్లింగ్‌లోకి తిరిగి వచ్చే విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో పాల్గొనాలని ఆమె ఆశిస్తోంది. "పారిస్ ఒలింపిక్స్‌తో నా ప్రయాణం ముగిసిందా అని చాలా మంది అడిగారు. చాలా కాలం వరకు నా దగ్గర సమాధానం లేదు. నాకు ఒత్తిడి, అంచనాలు, చివరికి నా కలలకు కూడా దూరంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. కొన్నేళ్లలో మొదటిసారిగా, నేను శ్వాస తీసుకునేందుకు సమయం దొరికింది. నా ప్రయాణం భారాన్ని అర్థం చేసుకోవడానికి సమయం తీసుకున్నాను – ఎత్తుపల్లాలు, గుండె బద్దలు, త్యాగాలు, ప్రపంచం చూడని నా రూపాలు. ఆ ఆలోచనలలో ఎక్కడో, నాకు నిజం దొరికింది, నాకు ఇప్పటికీ ఈ ఆట అంటే ఇష్టం. నేను ఇప్పటికీ పోటీ పడాలనుకుంటున్నాను" అని వినేశ్ ఫొగాట్ రాసుకొచ్చింది.ఆమె కొనసాగిస్తూ, "ఆ నిశ్శబ్దంలో నేను మర్చిపోయిన ఒక విషయం దొరికింది – 'ఆ మంట ఎప్పటికీ చల్లారదు'. అది అలసట కింద అణిచివేయబడింది. క్రమశిక్షణ, నిత్యకృత్యం, పోరాటం... ఇదంతా నా సిస్టమ్‌లో ఉంది. నేను ఎంత దూరంగా వెళ్లినా, నాలో ఒక భాగం మ్యాట్‌పైనే ఉండిపోయింది" అని పేర్కొంది.చివరిగా, వినేశ్ ఫొగాట్ ఈసారి ఒంటరిగా నడవట్లేదని ప్రకటించింది. "నేను ఇక్కడ ఉన్నాను. లాస్ ఏంజెల్స్ వైపుకు తిరిగి అడుగులు వేస్తున్నాను. భయం లేని హృదయం, లొంగిపోవడానికి నిరాకరించే స్ఫూర్తితో తిరిగొస్తున్నాను. ఈసారి నేను ఒంటరిగా నడవడం లేదు, నా కొడుకు, నా జట్టు, నా అతిపెద్ద ప్రేరణ, లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ వైపు ఈ మార్గంలో నా చిన్న చీర్‌లీడర్‌గా నాతో పాటు చేరుతున్నారు," అని వినేశ్ రాసుకొచ్చింది. దీని ద్వారా వినేశ్ ఎమ్మెల్యేగా తన పదవిని కొనసాగిస్తూనే, మళ్లీ రెజ్లింగ్ మ్యాట్‌పై సత్తా చాటడానికి సిద్ధమవుతోందని స్పష్టమవుతోంది.

# నాతో పాటు అతని వల్లే ఈ ఓటమి: సూర్యకుమార్ యాదవ్

టాస్ గెలిచి బ్యాటింగ్ చేయకుండా బౌలింగ్ ఎంచుకోవడంతో పాటు బ్యాటింగ్ వైఫల్యం తమ ఓటమిని శాసించిందని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. ముఖ్యంగా తనతో పాటు శుభ్‌మన్ గిల్ మెరుగ్గా బ్యాటింగ్ చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు.



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన రెండో టీ20లో సమష్టిగా రాణించిన సౌతాఫ్రికా 51 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. తన వల్లే ఈ పరాజయం ఎదురైందని చెప్పుకొచ్చాడు.పిచ్ కండిషన్స్‌ను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యామని, ప్లాన్ బీని అమలు చేయలేకపోయామని తెలిపాడు. 'టాస్ గెలిచిన వేం ముందుగా బ్యాటింగ్ చేయాల్సింది. కానీ బౌలింగ్ ఎంచుకున్నాం. అయినప్పటికీ మేం బాగానే పుంజుకున్నాం. కానీ ముందుగా బ్యాటింగ్ చేయడం వల్ల ఏ లెంగ్త్‌ల్లో బౌలింగ్ చేయాలనే విషయం సౌతాఫ్రికా బౌలర్లకు బాగా అర్థమైంది. ఇది నేర్చుకునే ప్రక్రియ. ఈ ఓటమి మాకు ఓ గుణపాఠం. తప్పిదాలను సరిదిద్దుకొని ముందుకు సాగుతాం.




# రామ్ పోతినేని.. ఫ్యాన్స్ రిక్వెస్ట్ వింటారా?



: టాలీవుడ్ యంగ్ హీరో, ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనికి ఉన్న ఇమేజే వేరు. సినీ బ్యాక్ గ్రౌండ్ తోనే ఇండస్ట్రీలోకి వచ్చినా.. తన టాలెంట్ తో మాత్రం ప్రత్యేక క్రేజ్ సంపాదించుకున్నారు. కెరీర్ లో వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ స్పెషల్ ఫేమ్ ను సొంతం చేసుకున్నారు. రీల్ లైఫ్ తో పాటు రియల్ లైఫ్ లో కూడా ఎనర్జీతోనే కనిపిస్తుంటారు. అయితే రామ్.. హిట్ అందుకుని చాలా కాలం అయింది. వరుస సినిమాల్లో నటిస్తూ.. థియేటర్స్ లో సందడి చేస్తున్నా.. హిట్ దొరకడం లేదు. మంచి కమ్ బ్యాక్ ఇద్దామని ట్రై చేసినా కుదరడం లేదు. రీసెంట్ గా ఆంధ్రా కింగ్ తాలూకా మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రామ్.. భారీ హిట్ ను సొంతం చేసుకుంటారని అంతా ఎక్స్పెక్ట్ చేశారు. ఆ సినిమాకు రివ్యూలు పాజిటివ్ గానే వచ్చినా.. అనుకున్నంత స్థాయిలో బాక్సాఫీస్ వద్ద వసూళ్లను రాబట్టలేదు. మూవీ బాగుందని అంతా చెబుతున్నా.. మూడు వారాలకే థియేట్రికల్ రన్ ను క్లోజ్ చేసుకుంది. దీంతో సినిమా ఆడియన్స్ ను రీచ్ అవ్వలేదని చెప్పాలి. దీంతో మళ్లీ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో రామ్ పోతినేనికి నిరాశే ఎదురైంది. అయితే ఇప్పుడు అసలు రామ్ ఎందుకు కమ్ బ్యాక్ ఇవ్వలేకపోతున్నారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతుండగా.. అందుకు ముఖ్య కారణం సినిమా సెలెక్షన్ అనే చెప్పాలి. ఎందుకంటే రామ్.. తనకు సూట్ అయ్యే జోనర్ కు కొన్నేళ్ల క్రితం దూరమయ్యారు. ఆయనకు లవ్ జోనర్ మూవీస్ బాగా సెట్ అవుతాయని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఆ జోనర్ లో ఇప్పటికే ఆయన చేసిన సినిమాలు.. ఆడియన్స్ ను అలరించాయి. మంచి హిట్స్ గా కూడా నిలిచాయి. అందులో నేను శైలజ వంటి వివిధ చిత్రాలు ఉన్నాయి. కానీ రామ్ మాత్రం.. తనకు సెట్ కాని జోనర్స్ లోకి వెళ్తున్నారు. మాస్ జోనర్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ హిట్ అవ్వడంతో.. అటు వైపు మొగ్గు చూపుతూ వచ్చారు. కానీ ఆ మూవీ తప్ప.. స్కంద, వారియర్, రెడ్, డబుల్ ఇస్మార్ట్ వంటి ప్రయోగాత్మక సినిమాలు అన్నీ బాక్సాఫీస్ వద్ద బెడిసికొట్టాయి. రామ్ కెరీర్ లో డిజాస్టర్స్ గా నిలిచాయి. ఇప్పుడు ఏకంగా హారర్ మూవీ చేస్తారని టాక్ వినిపిస్తోంది. దీంతో ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ప్రయోగాలు వద్దని సూచిస్తున్నారు. లవ్ జోనర్ ను సెలెక్ట్ చేసుకోమని ఫ్యాన్స్ చెబుతున్నారు. మరి అభిమానుల అభిప్రాయాలను రామ్ వింటారో లేదో చూడాలి.



# అఖండకు వరుస షాక్ లు.. ఇప్పుడు మరో పిటిషన్..

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో రూపొందిన అఖండ 2: తాండవం మూవీ రీసెంట్ గా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. డివైన్ ఎలిమెంట్స్ తో మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కగా... నేడు వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజైంది. నిన్న ప్రీమియర్స్ తో సినిమా సందడి మొదలైంది. నిజానికి డిసెంబర్ 5వ తేదీన సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. మద్రాసు హైకోర్టు మూవీ విడుదలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక సమస్యలతో పేరుకుపోయిన.. అఖండ సీక్వెల్ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ఎంటర్టైన్మెంట్స్ వాటిని క్లియర్ చేసుకుని ఎట్టకేలకు రిలీజ్ చేసింది. నిన్న ప్రీమియర్స్ కూడా వేసింది. కానీ ప్రీమియర్స్ కు కొన్ని గంటల ముందు తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటికే నిర్మాణ సంస్థ అందుకున్న ప్రీమియర్ షో టికెట్ ధరల పెంపు జీవోను గురువారం మధ్యాహ్నం సస్పెండ్ చేసింది. దీంతో ప్రీమియర్స్ రద్దు అయిపోతాయని వార్తలు రాగా.. ఆడియన్స్, అభిమానులు కోసం మేకర్స్ వేశారు. అయితే ఇప్పుడు ఆ విషయంపై హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను నిర్మాణ సంస్థ ఉల్లంఘించిందని విజయ్ గోపాల్ అనే న్యాయవాది.. తన పిటిషన్ లో పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా.. ప్రీమియర్స్ షోస్ ను మేకర్స్ వేశారని చెప్పారు. అందుకుగాను తాజాగా ఆయన కోర్టు ధిక్కరణ పిటిషన్ ను దాఖలు చేశారు. దీంతో విచారణకు అంగీకరించింది న్యాయస్థానం. మధ్యాహ్నం విచారణ చేపడతామని వెల్లడించింది. ఇప్పుడు ఆ విషయం సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. తెలంగాణ హైకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందోనన్న విషయంపై అంతా దృష్టి సారించారు. అయితే నిన్న ధరల పెంపు జీవోను రద్దు చేసిన కేసు విచారణను కూడా నేటికే వాయిదా వేసింది కోర్టు. నిజానికి.. అఖండ-2 చిత్రానికి తెలంగాణలో టికెట్ల రేట్లు భారీగా పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జీఎస్టీతో కలుపుకొని సింగిల్ స్క్రీన్లకు టికెట్ పై రూ. 50, మల్టీప్లెక్సుల్లో టికెట్ ధరపై రూ. 100 పెంచుకునే ఛాన్స్ ఇచ్చింది. డిసెంబర్ 11న రాత్రి 8 గంటలకు ప్రీమియర్ షోకు రూ. 600 టికెట్ రేటుకు అనుమతులు ఇస్తూ జీవోలో పేర్కొంది. ఇప్పుడు దానిపైనే హైకోర్టులో వ్యవహారం నడుస్తోంది.

# స్టైల్ కా బాప్: అట్లీ+ బన్నీ= అంతకుమించి!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్టైలింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిస్ స్టార్ అనే ఇమేజ్ నుంచి ఐకాన్ స్టార్ గా ఎదిగాడు. కానీ బన్నీ స్టైలింగ్ లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. స్టైలింగ్ లో న్యూట్రెండ్ ఫాలో అవ్వడం...అందులో ఓ ట్రెండ్ ని సృష్టించడం అతడికే తెలిసిన టెక్నిక్. టాలీవుడ్ లో చాలా మంది హీరో లున్నారు. రామ్ చరణ్, మహేష్, ఎన్టీఆర్ , ప్రభాస్ ఇలా పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న స్టార్లే వీళ్లంతా. కానీ వాళ్లెవ్వరూ స్టైలింగ్ ను పెద్దగా అనుసరించారు. ఎక్కడైనా ఒకేలా: ఆన్ ది స్క్రీన్ తప్ప ఆఫ్ ది స్క్రీన్ లో ఆ రకంగా ఉండేందుకు ఆసక్తి చూపించారు. కానీ బన్నీ మాత్రం ఆఫ్ ది స్క్రీన్ లోనూ స్టైలింగ్ ను అనుసరించడంలో మాస్టర్. తెర ముందు ఎలా కనిపిస్తాడో? తెర వెనుక కూడా అంతే ఫ్యాషన్ తో స్టైలింగ్ ను ఫాలో అవుతాడు. అందుకే స్టైలిష్ స్టార్ అయ్యాడు? అన్నది అంతే వాస్తవం. ప్రస్తుతం అట్లీ దర్శక త్వంలో ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో బన్నీ ఎంత స్టైలిష్ గా కనిపిస్తాడు? అన్న దానిపై చర్చ జరుగుతూనే ఉంది.ఇప్పుడు మరో పిటిషన్.. స్లిమ్ లుక్ లో బన్నీ: ఈ విషయంలో అట్లీ ఎంత మాత్రం రాజీ పడే దర్శకుడు కాదు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే విదేశీ స్టూడియోల్లో బన్నీ స్టైలిష్ లుక్ కి సంబంధించిన ఎన్నో టెస్ట్ లు జరిగాయి. దీని వెనుక ఎంతో మంది డిజైనర్లు పని చేసారు. ఫైనల్ గా ఓ లుక్ డిసైడ్ అయింది. పాత్రకు తగ్గట్టు అట్లీ సంతృప్తి చెందే లుక్ ఒకటి రెడీ అయింది. సినిమాలో ఆ లుక్ ఎలా ఉంటుంది? ఓ సినిమా ప్రమోషన్ లో పాల్గొనడంతో బన్నీ శారీరక కొలతల వరంగా చూస్తే ఇలా కనిపిస్తాడని అంచనా వేయొచ్చు. అట్లీనే ఫాలో అవుతున్నాడా: మునుపటి కంటే స్లిమ్ అయ్యాడు. గ్రే హెయిర్ స్టైల్ లో కనిపిస్తున్నాడు.



# వెండితెర మీద రాజమౌళి ముద్ర రుచి చూశారా..?

దర్శక ధీరుడు రాజమౌళి ఏ సినిమా చేసినా దానికో భారీ సెటప్ ఎరేంజ్ చేస్తాడు. ముఖ్యంగా బాహుబలి తర్వాత ఆయన చేసే ప్రతి సినిమా విషయంలో ఎక్స్ పెక్టేషన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటున్నాయి. ఆఫ్టర్ బాహుబలి తో ఏకంగా ఆస్కార్ ని టచ్ చేశాడు జక్కన్న. ఇక నెక్స్ట్ రాబోతున్న వారణాసి సినిమాతో చాలా పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నాడని అనిపిస్తుంది. రాజమౌళి మహేష్ కాంబినేషన్ సినిమా ఎలా ఉండాలని ఫ్యాన్స్ అనుకుంటారో ఆ అంచనాలను మించి ఈ సినిమా ఉండేలా ప్లాన్ చేస్తున్నాడు జక్కన్న. రాజమౌళి. సినిమా ఎలా ప్రమోట్ చేయాలి.. వారణాసి గ్లింప్స్ తోనే సినిమాపై ఒక హ్యూజ్ బజ్ పెంచేశాడు రాజమౌళి. సినిమా తీయడమే కాదు దాన్ని ఎలా ప్రమోట్ చేయాలి అన్న దానిలో పి.హెచ్ డి చేశాడు రాజమౌళి అందుకే వారణాసి గ్లింప్స్ ని సినిమాల రిలీజ్ టైం లో ఫీస్ట్ గా అందిస్తున్నాడు. లేటెస్ట్ గా రిలీజైన బాలకృష్ణ అఖండ 2 థియేటర్ లో వారణాసి గ్లింప్స్ సర్ ప్రైజ్ చేసింది. వారణాసి గ్లింప్స్ ని వెండితెర మీద చూసిన ఆడియన్స్ అదరహో అనేస్తున్నారు. రాజమౌళి ఫ్రేమ్ అంటే డీటైలింగ్ లో నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుంది. అలా వారణాసి గ్లింప్స్ లో ప్రతి ఫ్రేం ని 70 ఓఓ స్క్రీన్ మీద ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. అంతేకాదు ఆ విజువల్ క్వాలిటీ.. మ్యూజిక్.. టేకింగ్.. ముఖ్యంగా మహేష్ బాబు లుక్స్ అన్నీ కూడా జస్ట్ టీజర్ తోనే పూనకాలు తెప్పించేస్తున్నాయి. ఈ సినిమాలో మహేష్ తో ఒకటి రెండు కాదు ఐదు డిఫరెంట్ రోల్స్ చేయిస్తున్నాడని టాక్. అఖండ 2లో మహేష్ వారణాసి గ్లింప్స్.. అదే నిజమైతే మాత్రం రాజమౌళి సినిమాలో సూపర్ స్టార్ మహేష్ విశ్వరూపంగా ఇంతకుముందు ఉన్న సినిమాల రికార్డులన్నీ కూడా చెరిపేయడం పక్కా అని చెప్పొచ్చు. అఖండ 2లో మహేష్ వారణాసి గ్లింప్స్ ఆడియన్స్ ని థ్రిల్ చేస్తుంది. అంతేకాదు సినిమాను ఐమాక్స్ స్క్రీన్ పై చూసిన ఆడియన్స్ కి ఈ టీజర్ ఫుల్ స్క్రీన్ ట్రీట్ ఇవ్వడం మరింత స్పెషల్ గా మారింది. సో తప్పకుండా రాజమౌళి వారణాసి రిలీజ్ లోపు ఏ భారీ సినిమా రిలీజైన దాన్ని తన సినిమా ప్రమోషన్స్ కి వాడుకుంటాడని చెప్పడంలో సందేహం లేదు. వారణాసి సినిమా లో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుండగా కుంభ రోల్ లో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నాడు. ఈ సినిమాను హాలీవుడ్ మూవీస్ కి ధీటుగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్న జక్కన్న 2027 సమ్మర్ కి రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారట. వారణాసి నుంచి సంచారి సాంగ్ తో కీరవాణి మరోసారి అదరగొట్టగా కుంభ నేపథ్యంతో వచ్చే ప్రళయం సాంగ్ కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**